కీర్తనలు

# విడిచిన విరిదండ - తెలుగు తిరుప్పావు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని గీతా దీక్ష వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) గీతా దీక్ష వారి వెబ్ సైట్: http://geetadeeksha.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో గీతా దీక్ష వారి వెబ్ సైట్ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Helpline: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## గీతా దీక్ష వారి వెబ్ సైట్:

## http://www.geetadeeksha.com



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



# విడిచిన విరిదండ

## (ఆముక్త మూల్యద)

## తెలుగు తిరుప్పావు

30 పాశురములకు

తెలుగు పద్యములు తాత్పర్య వివరణతో

రచన

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు

M.Tech.



## సతీ సమేత అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు


Address :

Flat No.5; Plot 61,

Siddardha Apartments,

Siddardha Nagar,

Hyderabad - 500 038, A.P, India

E-Mail : deekshitulu_a@yhaoo.com

Mobile : 9393021360

Website: http://www.geetadeeksha.com/

ఓం

శుభమస్తు అవిఘ్నమస్తు



# విడిచిన విరిదండ

## (ఆముక్త మూల్యద)

## తెలుగు తిరుప్పావు

### 30 పాశురములకు
### తెలుగు పద్యములు తాత్పర్య వివరణతో


రచన

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech.




## తొలి పలుకులు

శ్రీమన్నారాయణుడు జగత్పిత. ఆయన లోకమాత లక్ష్మీదేవికి, దుఃఖమయమైన ఈ సంసారములో తిరిగి తిరిగి తప్పులు చేస్తూ జన్మల రొంపిలో ఇరుక్కుపోయి బయటకు రాలేక, రావాలని ఆరాటపడే వారికి ఆ తరుణోపాయాలు పలుమార్లు చెప్పాడు స్వామి. భగవద్గీత చెప్పి పార్ధునికి, విష్ణు నామ సహస్రం విని భీష్మునికి, తనమాయజూపి యశోదకు, గోపయ్యలకు, శిరస్సు ఖండించి శిశుపాలునికి మోక్షం ప్రసాదించాడు. కాని చదువు సంధ్యలు లేని గోపికలకు ఏ అందం చూసి మధుర శృంగారానుభవం ఇచ్చాడు? వారివి జ్ఞాన, యోగ మార్గాలు కావు. శరణాగతి కూడా కాదు. పూజచేకొలువ నిచ్చాడు. స్వామికి పూలు తులసి దళాలు చాలా ఇష్టం. వాటితో ఆయన్ని పూజించి ముక్తి పొందారు గోపికలు. ఆయన హృదయంలో స్థిర స్థానం సంపాదించారు. ఇది ద్వాపరయుగ గాధ. కొన్నివేల సంవత్సరాల తర్వాత మళ్ళీ అమ్మవారు కలియుగంలో, విల్లిపుత్తూరు అనే గ్రామంలో దక్షిణ దేశంలో విష్ణుచిత్తుడు అనే గొప్ప భక్తునికి చిన్నారి పాప రూపంతో తులసివనంలో దొరికింది. 'గోదా' అనే పేరుతో ఆమెను పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆయన శ్రీవటపత్రశాయిని పూల మాలలతోను, తులసిదళాలతోను పూజించి ఆరాధించే వాడు. ఆ మహాభక్తుని ఆలన పాలనతో



పెరిగిన గోదా కృష్ణునిపై మక్కువ పెంచుకుంది. ఆమె శుక్లపక్ష చంద్రునిలా పెద్దదవుతున్న కొలది స్వామిపై ఆమె ఇష్టం అనురాగంగా మారింది. అనురాగం విరహంగా మారింది. మమైక్యతా భావం, విడరాని బంధం అయింది. ఆమె ఆండాళ్, తను కృష్ణుడి సొత్తు. గోదా, ఆండాళ్ అని కూడ అంటారు ఆమెను.

ఆనాడు కృష్ణుని మాటతో కాత్యాయనీ వ్రతం వానలు కురవటం కోసం చేస్తున్నామనే మిషతో, పూజచేయించే నందనందను డెందంలో ఉందామనే ఆశతో తెల్లవారుజామున పరుగు పరుగున వచ్చే గోపికలలో నాయిక తనే అని మైమరచింది ఆండాళ్ళు.

పూమాలలను వటపత్ర సాయికి కైంకర్యం చేసే ముందు తాను ధరించి, తన అందం స్వామి అందంతో సరితూగ గలదా అని, పోల్చి చూచుకొని గోదా మురిసేది. ఆమె ధరించగానే ఆ పూమాలలు విచిత్రమైన పరిమళంతో గుబాళించేవి.

విష్ణుచిత్తులు ఈ వింతజూచి దిగ్భ్రాంతి చెందేవారు గాని, గోదా ఆముక్త మాలలను (విడిచిన విరి దండలను) స్వామి కర్పిస్తున్నదని ఊహించ లేక పోయారు. వారు నేరుగా గోదాను ప్రశ్నించారు. స్వామి ఆలోచన తప్ప



అన్య చింతన లేని గోదా నిజం చెప్పింది. అయ్యో ఎంత అపచారం జరిగింది. తను స్వామి కర్పిస్తున్నవి, విడిచిన విరిదండలా?

ఆయన ఇక ఆ మాలలు స్వామి కర్పించలేక, దిగాలు పడి ఆలయానికి పోకుండా కూర్చుండి పోయారు. కలలో వటపత్రసాయి వారికి దర్శనం ఇచ్చి, ఓయీ! నాకు గోదా సమర్పించే ఈ విడిచిన విరిదండలే ఇష్టం. నాకు ఇంకేమీ ఇష్టంలేదు. నాకు గోదా ధరించి విడిచిన ఈ విరిదండలే కావాలి. లే త్వరగా అందించు అవి లేక నాకు నీ పూజలవసరం లేదు అన్నారు.

అప్పటినుంచి గోదాకు ఆముక్త మూల్యద అనే నామం స్థిరపడింది. చక్కటి అందాల సుగుణాల రాశి గోదా, యవ్వన వసంతంతో వికసించింది. విష్ణుచిత్తులు ఆమెకు కల్యాణం జరిపించాలని ఆమె అభిప్రాయం అడిగారు. దాని కామె నాన్నగారూ! ప్రకృతి బలహీనతలు గల సామాన్యుడైన వాడు నాకక్కర లేదు. శ్రీమన్నారాయణుని 108 దేశాలలో వెలసిన దివ్య సౌందర్య విగ్రహముల వర్ణనలను తెప్పించండి. నా

హృదయానికి నచ్చిన వారిని ఎన్నుకుంటాను అన్నది. వరుల దగ్గరకు వెళ్ళి కుదిర్చే పెళ్ళి సంబంధాలలో పరాయివారి అసత్యాలు ఎక్కువ వుంటాయి. అందుచేత వరులనే పిలిపించి మంచి చెడ్డలు తెలుసుకోవాలి. అందుచే ఆ 108 మందిని ఇక్కడకు పిలిపించండి. నా మనోవల్లభుడిని యెన్నుకుంటాను అన్నది.

108 మంది దివ్యమైన అయ్యవార్లు దేశదేశాల నుండి గోదాదేవి స్వయంవరానికి యేతెంచారు. వారిలో విశాల నేత్రుడు, పురుషులనే మోహింప జేయగల సుందరుడైన శ్రీరంగనాధుని, శ్రీరంగపురనాయకుని ఆమె వరించింది.

తండ్రీ కూతుళ్ళను ఆశీర్వదించి తగిన సమయానికి తరుణిని జేపట్టెదనని చెప్పి స్వామి శ్రీరంగపురం జేరుకున్నారు.

స్వామి వెళ్ళిన దగ్గిరనుంచి గోదాదేవి పరిస్థితి వర్ణనా తీతంగా మారిపోయింది. స్వామి ధ్యాసలోనే ఆమె ప్రతిక్షణం గడిపింది. ఆమె స్వామికోసం పడుతున్న ఆవేదనను గ్రహించిన విష్ణుచిత్తులు ఆమెకు ద్వాపర యుగంలో భగవానుని సందర్శన, అనురాగం కోరి గోపికలు ఆచరించిన కాత్యాయనీ వ్రతమను,



(ధనుర్మాస వ్రతమును) ఆచరించమని ప్రబోధించారు.

ఆ వ్రతదీక్షలో గోదాదేవి శ్రీకృష్ణ పరమాత్మను రంగనాధునిగా భావించి 'తిరుప్పావై' అను ముప్పది పాశరములను (అద్భుత ఛందోబద్ధమైన పద్యములను) రోజుకొక్కటి చొప్పున పాడింది.

ఆ ప్రబంధము తమిళ భాషలో శిరోమణి వంటిది. వటపత్ర సాయి కంఠసీమలోని పూదండల వలె, తులసి మాలలవలె దివ్య సౌరభ భరితమైన పాశరములు ఈ తిరుప్పావైలో స్వామిపై ఆమెకు గల అనురాగం, శృంగార భక్తి, అనన్యత (నీవే తప్ప ఇతఃపరం బెరుగ నన్నట్లు), మమైకం కనిపిస్తాయి. ఇదే ఆంధ్రభోజుడని పేరుగాంచిన శ్రీకృష్ణ దేవరాయలు వారి ప్రియ రచనా సుపుత్రిక ఈ ఆముక్తమాల్యద.

ఆ గోదాదేవి తీయటి కలలో రంగనాధుడు పెండ్లికొడుకు. అక్కున జేర్చి తనను ఉక్కిరి బిక్కిరి చేసే నవమోహనుడు. ఆ స్వామికోసం గోదా పడే ఆవేదన వర్ణనాతీతం. వ్రతం పూర్తయింది. చూస్తుండగానే వసంతం వచ్చింది. కాని స్వామి జాడలేదు.



విష్ణు చిత్తులు మరొక్కసారి రంగనాధ స్వామిని శ్రీరంగంలో కలిసి గోదా గోడును వివరించారు.

స్వామినొచ్చుకొని అయ్యో పని ఒత్తిడిలో రాలేకపోయాను, గాని గోదాను మరిచిపోలేదు. ఈ అంగుళీయం ఈ దివ్య సుగంధ భరిత పూమాలలను గోదాకిచ్చి నేను త్వరలో వివాహ సుముహూర్తం నిశ్చయించి పెండ్లికుమారునిగా ఆమెను దర్శించెదనని ఆమెకు తెలుపుడు అని పంపించారు.

ఆ వార్త విని గోదా ఆనందంతో మురిసిపోయి ఆ ఉంగరం పూమాలలు ధరించింది. గోదా ఆనందానికి యెల్లలు లేవు.

అనంతరం శ్రీరంగనాధుడు,తన ఆలయ ధర్మకర్త శ్రీవల్లభదేవ భూపతిని తన వివాహమునకు కావలసిన యేర్పాట్లు చేయమని ఆదేశించారు. ఏర్పాట్లు పూర్తి అయిన పిదప విష్ణు చిత్తునికి వాగ్దానం చేసినట్లే తరలివచ్చారు. గోదాదేవి ఆనందానికి హద్దులు లేవు.

వివాహం యెంతో వైభవంగా జరిగింది. శ్రీరంగనాధుని దివ్య మంగళ విగ్రహంలో గోదాదేవి ఐక్యమై పోయింది. విష్ణు



చిత్తులు చేసిన నిస్వార్ధ సేవకు ప్రతిఫలంగా ఆతనికి అతి దుర్లభమైన ఆళ్వారుల పరంపరలో ఉన్నత స్థానంలో నిలిచే భాగ్యం దక్కింది.

శ్రీమన్నారాయణునిపై ఆమెకున్న అనురాగం వలపుగా మారి దాని పరిమళం భక్తితో కలిసి గోదా చేసిన వ్రతం, మహిళా లోకానికి, పారిజాత పుష్పంవలె ఎన్నడూ వాడని పరిమళాలిచ్చే భక్తిని ప్రసాదించింది.

ఆ ధనుర్మాస వ్రతం శ్రీకృష్ణునికి అత్యంత ప్రియమైనది. దేశాన్ని సుభిక్షం చేసే వానలు కురిపించ గలిగినది. దేనివలన గొల్లకన్నెలు కన్నయ్య కన్నుల వన్నెలయ్యారో ఆ వ్రతాన్ని ఆండాళ్ తల్లి మన కందించింది.

దీనివల్ల ఆమెగూడా నక్షత్రమండలంలో ధృవతారలాగ, ఆళ్వారులలో స్థానం సంపాదించిన ఏకైక స్త్రీ మూర్తి అయింది. గోదాదేవి శ్రీకృష్ణుని తనొక్కతే పొందాలనుకోలేదు. స్వామిపై అనురాగం గల వారందరూ పొందాలను కొన్నది.

భగవాన్ శ్రీరామానుజులు కూడా ఆండాళ్ తల్లి కోవకు జెందిన వారే. ద్వయ మంత్రాన్ని ఆలయ శిఖరంపై నుంచి

పెద్దగా ఎలుగెత్తి అరచి లోకానికి వెల్లడించారు. తనకి పాపం వచ్చినా ఇంత తేలికగా అందరికీ స్వామి కటాక్ష వీక్షణం లభిస్తే చాలు అన్నారు. మహామహులు అట్లాంటి నిస్వార్ధ భక్తిగల వారిని రక్షించటానికే ఆ నీలమేఘ శ్యామునికి అనేక రకాల ఆయుధాలున్నాయి.

ఈ తిరుప్పావై శ్రీరామానుజులు నిత్యమూ భిక్షకు వెళ్ళేముందు పఠించేవారట. అందుకనే ఆయనను "తిరుప్పావై జీయర్" అని పిలిచేవారు. దీనిని చదవని వారి జన్మ భూమికే భారం అన్నారు. ("వైయం శుప్పదం వంబు" అన్నారు)

తమిళ నుడికారము కొన్ని చోట్ల తెలుగులో ఎబ్బెట్టుగా వుంటుంది. అటువంటి చోట భాషా సౌలభ్యానికి తెలుగు నుడికారం తీసుకున్నాను.



# ధనుర్మాస వ్రతము

ప్రపంచములో పలురకాల జీవరాశులలో ఉత్తమోత్తములు మానవులు. మానవ జీవికి మాత్రమే ముక్తి కలిగే అవకాశమున్నది. ఇటువంటి అవకాశం కోటానుకోట్లలో ఒక్కరికి లభించడం జరుగును. అది వారు చేసుకొనే భగవత్ కార్యక్రమములను బట్టి యుండును. ఈ కార్యక్రమో పాయములను శ్రీమన్నారాయణుడు అమ్మవారికి మూడింటిని ఉపదేశించెను. అవి 1. శ్రీ హరినామ సంకీర్తనము. 2. శరణాగతి 3. పుష్పార్చన.

శ్రీహరి నామ సంకీర్తనము కొందరికి మాత్రమే పరిమితంగా యుండును.

శరణాగతి కూడా కొందరికే చెందినది. పుష్పార్చన నేటి అణుయుగ, కంప్యూటర్ కాలంలో ఆబాలగోపాల స్త్రీ పురుష భేదం లేకుండా సామూహికంగా భగవత్ పూజ, సేవ, వ్రతము చేసి ముక్తిని పొందవచ్చునని మన పూర్వీకులు, అనుభవజ్ఞులు తెలియజేసిరి. లోకంలో ఎన్నో వ్రతములున్నవి. కాని అవి



లౌకిక కోరికలు తీర్చుటకే పరిమితము. ఈ వ్రతం లౌకిక కోరికతోపాటు ముక్తినిచ్చు సులభోపాయమైన "ధనుర్మాస వ్రతం".

"ధనుర్మాస వ్రతం" అనగా సూర్యమాన ప్రకారంగా ధనుర్మాసము నెలనుండి ప్రారంభమగును. కావున దీనికి ధనుర్మాస వ్రతం అని అందురు.

ఈవ్రతం ద్వారా జీవులను తరింప జేయ దలచిన అమ్మవారు శ్రీవిష్ణుచిత్తులకు తులసీవనమున లభించినది. శ్రీ విష్ణుచిత్తులు ఈమెకు "గోదా" అని నామకరణం చేసిరి.

గోదాదేవి విల్లిపుత్తూరు వనంలో విష్ణుచిత్తుల వారికి లభించింది గదా! పుత్తూరు తమిళనాడులోనిది. ఆ ప్రాంతమంతా తమిళమే. తమిళమునే ద్రావిడం అంటారు. ఉభయ వేదములలోనిది గదా! మన ఆళ్వారులందరు పెరుమాళ్ళను పరవశించి పాడినది ద్రవిడంలోనే గదా! మన తెలుగు భాషలో పద్యముల వలె ద్రవిడంలో పద్యములను పాశురములంటారు.

మన గోదాదేవి రంగని, కృష్ణుని, అమ్మవారిమీద 30 రోజులకు 30 పాశురములు పాడి తాను తరించి గోపికలను



తరింపజేసి మన అందరిని కూడా తరింపజేయుచున్నది. మనలనందరికి మన మాతృభాష తెలుగులో అర్థమైయ్యేలాగా శ్రీమాన్ అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు గారు తెలుగు పద్యాలలో రచించి మనలనందరిని తరింప చేయుచున్నారు. వారికి భగవత్ భాగవత మంగళా శాసనములు మరియు గోదా రంగనాధుల అనుగ్రహము కలుగు గాక.

జై శ్రీమన్నారాయణ

**శ్రీమాన్ గట్టు కేశవాచార్యులు**

ప్రధానాచార్యులు

అభయ ఆంజనేయస్వామి దేవాలయము

మధురానగర్, హైదరాబాద్.

## ప్రార్థన

కం॥ శ్రీరంగనాథు వలపులు
కోరుచు పాశురములమ్మ గోదా ప్రీతిన్
ఆరాటంబున పాడెను
ఓ రంగా! నిన్ను జేర ఉల్లాసముగా.

శా॥ గోదామాత చరిత్ర వ్రాయు తపనన్ కొన్నాళ్ళు
యోచించితిన్
కాదే! సాధ్యమనంచు దల్చి అటుపై కన్నీటి
పర్యంతమై
ఏదీ మార్గమటంచు వేడ మెరిసెన్
ఈ పాశురంబుల్ మదిన్
ఓ దేవీ! తెనిగింప యోచనదియున్
యుల్లంబు రంజించెగా



కం॥ 'గోదా' పాశురములనే
నీదయచే చెబుదునయ్య నీరజనాభా!
కాదనక ఒద్దు చేర్చర
ఏదో యొక తీరునన్ను ఇదినీకె తగున్

కం॥ వ్రాయించు వాడవీవే
వ్రాయుట నాపేది నీవె వనమాలీ! నీ
సాయము నీయక నేనెటు
చేయిని కదపంగ గలను? చేవవు నీవే.

ఆవె॥ రాధ రాననంచు రవ్వంత బిగిసిన
మేము మేమనంచు తాము దూకి
కౌగిలింత జేరి కరుగరే భామినుల్
యదుకులేంద్ర కృష్ణ! అదియె అలుసు



కం॥ నారీ నారీ నడుమన
చేరెను మురవైరి మురియు చెలువలు తమితో
ఆరాధన శృంగారము
ఆరాధా ప్రియుని తీరు అద్భుతము కదా!

ఉ॥ నందకుమారుడీ పిడుగు నవ్వులు జూచిన
సోయిబోయి ఆ
నందము నిండి డెందములు నాట్యము లాడును
వాడు చేర రా
నందుకు మూతులన్ ముడుచు అన్నులమిన్నలు
గోపకాంతలున్
విందొనరింతురా ప్రియుని వీక్షణ భాగ్యము
తాము బొందినన్



సీ॥ కుండలో వెన్నలు కోడళ్ళ మూతులన్
వ్రాసి అత్తలు దిట్ట జేసినావు
పాలకుండలు చిట్లి పాలు నేల్పాలవన్
ముదుసళ్ళు దిట్టగా మురిసినావు
దూడని వదిలి, పాల్గుడువగ రమ్మని
ఆవులు మురియంగ నంపినావు
వెర్రిగోపులతోడ 'బిళ్ళగోటీ' ఆడి
చద్దులు తిన్నావు చవులు ఊర

తే॥ ముద్దు నెరుగని ముగ్ధకు ముద్దు రుచిని
జూపి పలుమార్లు విరహాగ్ని వేపినావు
వేణు గానామృతం బిచ్చు వేదవినుత
వందనంబొనరించరీ మందమతులు

# విడిచిన విరిదండ

## (ఆముక్త మూల్యద)

## తెలుగు తిరుప్పావు

### 30 పాశురములకు
### తెలుగు పద్యములు తాత్పర్య వివరణతో

## 1

అవతారిక :

గోపికలు కాత్యాయనీ వ్రతము జేయ నిశ్చయించుకొనిరి. సానుకూలమైన కాలము లభించినదని అదియెట్టి విశేషమైన కాలమో పొగడుచు, ఈ వ్రతము చేయ నర్హులెవరో నిశ్చయించు కుంటున్నారు. దీనిని ఏ ఫలము లాసించి చేసిన ఆ ఫలమునిచ్చు సాధనమని స్మరణ జేసికొనుచున్నారు. అత్యంతానందము ననుభవించు చున్నారు.



1 పాశురము

మార్ గళ్ఐత్తిజ్గళ్ మదినిఱైన్ద నన్నాళాల్
నీరాడ ప్పోదువీర్ పోదుమినో నేరిళైయీర్
శీర్‌మల్ గుమాయ్‌ప్పాడి శెల్వచ్చిఱుమీర్ కాళ్ !
కూర్‌వేల్ కొడున్దొళిలన్ నన్దగోపన్ కుమరన్

ఏరార్‌న్దకణ్ణి యశోదై యిళజ్ఞిజ్గమ్
కార్‌మేని చ్చెంగణ్ కదిర్ మతియమ్బోల్ ముగత్తాన్
నారాయణనే నమక్కే పఱై తదరువాన్
పారోర్ పుగళ ప్పడిన్దేలో రెమ్బావాయ్ 1



సీ॥ శుభ మార్గశీర్షాన శుక్ల పక్షంబున
వెన్నెల రాత్రులు విరిసి యుండు
స్నానాలు చేతము చక్కని నగలను
ధరియించి రారె ఓ తరుణులార!
గోపీ రమణులార! గొప్ప సంపదలున్న
వేలాయుధుడు నందు ప్రియసుతుండు
సువిశాల నేత్ర ఆ, సుదతి యశోదకు
బాలసింగంబంటి బాలుడతడు

ఆవె॥ నీల మేఘ శ్యామ నేత్రాలు అరుణాలు
సూర్యచంద్ర కాంతి శోభ మోము,
చేయ వ్రతము నెట్లు శ్రీమహావిష్ణువే
చక్కగాను దెలుపు జగతి మురియ.

తాత్పర్యము :

ఈ మార్గశీర్ష మాసమున శుక్ల పక్షమున రాత్రులు వెన్నెల నిండి యుండును. తెల్లవారు వేళ స్నానము చేయు ఆలోచన కలవారందరు రండు. సర్వసంపన్నులైన



గోపకులంలో జన్మించిన ఓ గోపికలారా! ఆభరణముల నన్నింటినీ ధరించిన వేలాయుధుడైన నందుని కుమారుడు, విశాల నేత్రయైన యశోదా దేవి గారాల బిడ్డడు, సింహ కిశోరము, నీలమేఘ శ్యాముడు ఎఱ్ఱని కన్నులు గల సూర్య చంద్రుల కాంతిగల ముఖము కలవాడునయిన కృష్ణ పరమాత్మయే మనకు వ్రత సాధనముల ననుగ్రహించును. లోకములన్నియు మిక్కిలి ఆనందము జెందును.

## 2

అవతారిక :

వ్రతము నాచరించ నిశ్చయించు కొనిన గోపికలు ఆ వ్రత నియమములేవో తెలుసు కొనుచున్నారు. అవి తెలిసిన గాని, వ్రతాచరణ సాధ్యమో, అసాధ్యమో నిశ్చయించు కొనలేరు కదా. పైగా వ్రతము నారంభించి, సాధ్యపడుట లేదని మధ్యలో మానివేసిన గ్రామమునకు ఏమి అనర్థము జరుగునో! ఇప్పటికే కరువు వచ్చింది. అందుచే ధనుర్మాస వ్రత నియమములు గోపికలు తెలుసుకొను చున్నారు.

2 పాశురము

వైయత్తు వాళ్వీర్కాళ్ ! నాముమ్ నమ్పావై క్కు
చెయ్యుమ్ క్కిరిశైగళ్ కేళీరో, పాఱ్కడలుళ్
పైయత్తు యిన్ఱ పరమనడిపాడి,
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి
మైయిట్టెళుతోమ్ మలరిట్టు నామ్ముడియోమ్
శెయ్యాదన శెయ్యోమ్ తీక్కుఱళై చ్చెన్ఱోదోమ్,
ఐయముమ్ పిచ్చైయు మాన్దనైయుమ్కైకాట్టి,
ఉయ్యుమాఱెణ్ణి యుకన్దేలో రెమ్బావాయ్. 2

సీ॥ శ్రీకృష్ణుతో బాటు జీవించి వసుధపై
తరగని ముదమందు ధన్యులార!
తెలవారు జామున సలుపుచు స్నానాలు
క్షీరాబ్ధి శయనుని కీర్తి పాడి,



పాలను, కాటుకన్, పూలను, నేతిని
వదలుట నియమంబు వ్రతమునందు
పెద్దల ఆజ్ఞలన్ వీడక జరుపాలి
పరులపై చాడీలు పలుక రాదు.

తే॥ దానమును, భిక్షగొను వారి తృప్తి దీర
జేయవలె నమ్మ మనసున చింత వీడి
ఇచ్చి ఉజ్జీవితంబగు ఈ విధమున
పొందెదము గాక హరినిట్లు పొలతులార!

తాత్పర్యము :

శ్రీకృష్ణ భగవానుడు అవతరించిన కాలంలో ఆయనతో భూలోకములో సమకాలికులై జన్మించి ఆయనతో పాటు సుఖ దుఃఖములను ఆనందము అనుభవించుచున్న అదృష్టవంతులార! ఆ వ్రతమాచరించు విధానమును తెలుసుకొనుడు.



తెల్లవారు ఝామున నిద్రలేచి, స్నానమాచరించి, పాల సముద్రమున మెల్లగా ఆదిశేషునిపై పరుండిన పురుషోత్తముని పాదములను కీర్తింతుము. నేతిని, పాలను విసర్జించెదము. కంటికి కాటుక దిద్దము. సిగలో పూలను ముడువము. పెద్దలు నిషేధించిన పనులు చేయము. ఇతరులపై చాడీలు పలుకము. భిక్షకులకు తృప్తిదీర దానము చేసెదము వారిని తిరిగి ఉజ్జీవించునట్లు కృషి చేతుము.

## 3

అవతారిక :

వ్రత నియములు తెలిసినవి. గోవులకు, గోపయ్యలకు కలిగే ప్రయోజనమేమిటో ఈ పాశురములో విశదీకరిస్తున్నారు. గొల్లవాళ్ళకి కావలసింది కొండంత బంగారం కాదు. వాళ్ళ గోవులు చల్లగా వుండటం. పాడిపంటలు వృద్ధి చెందడం. ఈ వ్రతం చేసే సమయంలో ముల్లోకాలను తన పాదులతో కొలిచిన పురుషోత్తముని కీర్తించెదము.



3 పాశురము

ఓంగి యుళకళన్ద ఉత్తమన్ పేర్ పాడి
నాంగళ్ నమ్బావైక్కు చ్చాత్తి నీరాడినాల్,.
తీంగిన్ఱి నాడెల్లామ్ తింగళ్ ముమ్మారి పెయ్దు
ఓంగు పెరుంశెన్నెలూడు కయలుగళ,
పూంగువళైప్పోదిల్ పొఱివణ్డు కణ్పడుప్ప,
త్తేంగాదే పుక్కిరిన్దు శీరత్తములై పత్తి,
వాంగ, క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళళ్ పెరుమ్బశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో రెమ్బావాయ్ 3

సీ॥ పెరిగి లోకాల త్రివిక్రముండై గొల్చె
ఉత్తముడాతని పొగడెదముగ,
వ్రతమును మిష మేము చేతుము స్నానాలు
ఈ భువి ముదమంద ఈతి తొలగి
నెలకు ముమ్మారులు నెలకొన వానలు
గూడున్ సమృద్ధిగ పాడిపంట

పెరిగిన వరిచేల, బెనుమీనములు త్రుళ్ళ,
ఛ్రమరముల్ కలువలన్ బవ్వళించు
జంకక కోష్ఠాల చనుదెంచి గోవులు
బలిసిన పొదుగుల పాల జిమ్ము

తే॥ పిదుకు చుండిన, కుండలు విరివి నిండు
పాడి యావులు యిచ్చెడి పాలతోటి
ఆవులివి ఉదారపు మేలు గోవులాయె
తరుగు లేనట్టి సంపదల్ తామొసంగ

తా॥ వేము వ్రతమను మిషతో స్నానమాచరించిన లోకములు ఆనందించును. ఈతి బాధలు తొలగును. నెలకు మూడు దినములు వర్షించును. ఈ వ్రతము వలన పాడి పంటలు సమృద్ధియగును.

ఏపుగా పెరిగిన వరిచేలలో చేపలు త్రుళ్ళి పడుచుండును. (పొలములో 'మడి' నిండుటకు పట్టిన నీటిలో కూడ చేపలుండి నేల తగిలి త్రుళ్ళిపడుతున్నవని అర్థం) జంకులేక కోష్ఠములలో ప్రవేశించి, పితుకుచుండగా



బలిష్టమైన వాని పొదుగులనుండి ఆవులు కుండల కొద్ది పాలిచ్చును. ఈ ఆవులు ఉదారమైనవి. ఇట్టి గోసంపద యున్న లోకమున తరగని సంపదలుండును. ఇందుకు, ఎంతో ఎత్తుగా పెరిగి, మూడు లోకాలను తన పాదములతో నాక్రమించిన ఆ త్రివిక్రముని, క్షీరసాగరమున చక్కగా పరుండి యున్న ఆ పురుషోత్తముని కీర్తించెదము.

## 4

అవతారిక :

రేపల్లెలో కరువు వచ్చింది. అందరూ బాధ పడుతున్నారు. తమ తిండి సంగతి ఎలా వున్నా గోమాతలు లేగదూడలు గడ్డిలేక యెండిపోతున్నాయి. గడ్డి కావాలంటే నేలపై సమృద్ధిగా వానలు కురియాలి. వాటికోసం నంద కుమారుడు బోధించే ధనుర్మాస వ్రతం చేయాలి.

ఇంతవరకు ధనుర్మాస వ్రతం యెందుకు చేయాలో? ఆ వ్రతం చేస్తె గోవులకు కలిగే మంచి ఏమిటో తెలుసుకున్నారు. ఇక ఆ వ్రతం వల్ల వానలు కురిపించేది ఎవరు? ఆ పర్జన్యుడని పిలువబడే వర్షాధినేత.



ఆ వర్షం యెలా కావాలో వర్ణిస్తున్నారు. మామూలుగా ఒక వానని వర్ణించటం కాదు. ఆ మహావిష్ణువుకు అన్వయించి వర్ణిస్తున్నారు. వర్షం ఉధృతమైతే దాని ప్రతాపం తాత్కాలికంగా బాధించినా లోకానికి మేలు చేస్తుంది.

గోపికలు ఈ పాశురములో వర్షం యే విధంగా కురియాలో వర్ణిస్తున్నారు.

4 పాశురము

ఆళిమళైకణ్ణా! ఒన్ఱు నీకై కరవేల్,
ఆళియుళ్ పుక్కు ముకన్దు కొడార్తేఱి,
ఊళి ముదల్వ నురువమ్బోల్ మెయ్ కఱుత్తు
పాళియన్దోళుడై పఱ్పనాపన్ కైయిల్,
ఆళిపోల్ మిన్ని వలమ్బురిపోల్ నిన్ఱతిర్న్దు
తాళాదే శార్ఙ్గ ముదైత్త శరమళై పోల్
వాళ వులకినిల్ పెయ్దిడాయ్, నాంగుళుమ్
మార్గళి నీరాడ మగిళ్న్దేలో రెమ్బావాయ్ 4



సీ॥ వర్ష నిర్వాహకా పర్జన్యదేవ! నీ
శౌర్యము జూపించు జాలివీడి
జలధి మధ్యకు బోయి జలము బుక్కిలి బట్టి
గర్జించు వ్యాపించి గగనమంత
జగతి కారణ భూతుడగు శ్రీమహావిష్ణు
వలె శ్యామలాకృతిన్ పరగుమయ్య
హరి కుడిచేతిలో మెరియు చక్రము రీతి
మెరియుము, శంఖమై ఉరుము మిపుడె

తే॥ విష్ణు శార్ఙ్గము విల్లంబు వెలువరించు
బాణముల వలె గుచ్చెడి వానదెమ్ము
జగము మురియును జనులెల్ల జలకమాడు
వర్షమందున ఆనంద పరవశమున

తాత్పర్యము :

వర్షమును నిర్వహించు వేల్పువైన ఓ పర్జన్యుడా! జాలి ఏమాత్రం చూపించకుండా నీప్రతాపమును చూపించుము.

గంభీరమైన సాగర మద్యమునకు బోయి ఆ జలమును గ్రోలి, గర్జించి నింగిని విస్తరించి, జగములన్నింటికీ కారణభూతుడైన శ్రీమహావిష్ణువు యొక్క దివ్య విగ్రహము వలె శ్యామల వర్ణముతో శోభించుము. అతని కుడిచేతిలోని చక్రము వలె మెరిసి ఎడమ చేతిలోని శంఖమువలె ఉరుముచూ, ఆతని శార్జము నుంచి వెలువడు వాడి ములుకుల వలె గుచ్చుకొనునట్లు వర్షించి లోకమంతయూ ఆనంద పరవశమై వేము స్నానము చేయునట్లు కటాక్షింపుము.

## 5

అవతారికః

ఆ శ్రీకృష్ణ పరమాత్మను నుతించి పూజించిన పొందగలుగు లాభము లేవో వర్ణించి చెప్పుచున్న గోపికలను వినుడు. మానవులు జన్మాంతరములలో చేసిన పాప పుణ్యములే నేటి ఈ జన్మయొక్క నిమ్నోన్నత్యములు, సుఖ దుఃఖముల కారణములని ఈ శ్రీకృష్ణ పరమాత్మయే భగవద్గీతలో బోధించినాడు. అదే ఇచ్చట చెప్పబడినది.



5 పాశురము

మాయనై మన్ను వడమదురై మైన్దనై
త్తూయ పెరునీర్ యమునై త్తుఱైవనై,
ఆయర్కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కై
తాయై క్కుడల్ విళక్కమ్ శెయ్ద దామోదరనై
తూయోమాయ్వన్దునామ్ తూమలర్ తూవిత్తొళుతు,
వాయినాల్ పాడి మనత్తినాల్ చిన్దిక్క
పోయపిళ్ళై యుమ్ పుగుదురువా నిన్ఱనవుమ్
తీయనిల్ తూశాగుమ్ శెప్పేలో రెమ్బావాయ్ 5

సీ॥ కీర్తించెదము రండు కేల్మోడ్చి కృష్ణుని
ప్రజలార మధుర నివాసులార!
అచ్చెరువును గొల్పు, యమునాతటీ విహా
రీ గోప దీపమౌ యితని లీల
తల్లి యశోదమ్మ త్రాటిచే గట్టగా
దామోదరుండాయె ఆ మురారి



శ్రీకృష్ణ భగవాను చేరి పూజింతము
పరిశుద్ధ పుష్పాల, వాక్సుధలతొ
కీర్తించెదము గాక కేల్మోడ్చి మనసార
ధ్యానించెదము హరిన్ తనివి తీర

తే॥ జన్మ జన్మలలోనుండి సంచితంబు
లయిన పాపాలు ఆగామి అఘములెల్ల
అగ్నిపడు దూది పింజలై అంతరించు
భక్తి భగవంతు నామము పాడెదముగ.

తాత్పర్యము ః

ఆశ్చర్యకరమైన చేష్టలు చేయు భగవానుని సదా కీర్తించు మధురానగర ప్రజలారా! మన నిర్వాహకుడును, యమునాతటీ విహారియు, గోపకుల శోభాయమాన మంగళదీపము అయిన ఈ శ్రీకృష్ణుడు తన తల్లి యశోద గర్భ ప్రకాశకుడు. ఆమె తాటిచే శ్రీకృష్ణుని రోటికి కట్టగా



ఆ దామోదరుడు రోటిని మద్ది వృక్షముల మధ్యనుంచి ఈడ్చి వాటిని పడగొట్టి గంధర్వుల శాప విమోచన కలిగించెను. అట్టి ఆ శ్రీకృష్ణ భగవానుని సమీపించి పరిశుద్ధములైన పూలచే పూజించి, నోరార కీర్తించి, మనసార ధ్యానించినచో మన సంచిత, ఆగామి కర్మల రాశిని తొలగించును. అవి అగ్నిజేరిన దూది పింజెల వలె భస్మమై నశించును. అందుకొఱకు ఆ భగవన్నామ సంకీర్తనము పాడుడు.

## 6

అవతారిక

ఇచ్చటి నుంచి పది పాశురములలో, పదిమంది గొల్లభామలను నిద్రలేపుట చెప్పబడు చున్నది. పదిమంది గోపికలు మానవుని పది ఇంద్రియములకు సంకేతములు ఇంద్రియములను అజ్ఞానము నుంచి తొలగించే యత్నము జరుగుచున్నది. భగవంతుని శక్తి దెలియని గోపిక అజ్ఞానియై నిద్రించుచున్నది. తెల్లవారి పోవుచున్నది కాని ఈ అజ్ఞాని నిద్ర వీడుట లేదు.

6 పాశురము

పుళ్ళుమ్ శిలమ్బినగాణ్ పుళ్ళరైయిన్ కోయిలిల్
వెళ్ళైవిళిశజ్ఞిన్ పేరరవమ్ కేట్టిలైయో ?
పిళ్ళాయ్ ఎళున్దిరాయ్ పేయ్ ములై నంజుండు
కళ్ళచ్చగడమ్ కలక్కళియ క్కాలోచ్చి,
వెళ్ళత్తరవిల్ తుయిలమర్న్ద విత్తినై,
ఉళ్ళత్తుకొండు మునివర్కుళుమ్ యోగిగళుమ్,
మెళ్ళవెళ్న్దు అరియెన్ఱ పేరరవమ్
ఉళ్ళమ్పుకున్దు కుళిర్న్దేలో రెమ్బావాయ్

సీ॥ ఆలయ శంఖాల ఆ ధ్వని వినరాద?
పక్షుల కువకువల్ పడతి వినవె
పూతన చనుబాలనున్న విషము ద్రావి
కపట శకటము తాన్ కాలదన్నె



పాలసంద్రంబున పన్నగశాయియౌ
జగతి కారణమైన శౌరి యితడు
శ్రీకాంతునెదలోన చేగొని నిలిపిన
మునులు యోగులు తాము మున్నెలేచి

తే॥ హరిహరీయని నినదించి స్వరము బెంచ
ఉల్లమున జేరి ఆధ్వని చల్లబరచి
లేపుచున్నది, నువుకూడ లేచి రావె
నల్లనయ్యను జూతము గొల్లభామ!

తాత్పర్యము ః

పక్షులు అరచుచు సడిచేయుచున్నవి. ఆలయములలో శంఖానాదములు పెద్దగా వినిపించుట లేదా, ఓ పిల్లా? లేచిరా. పూతన చనుబాలలోని విషము నాస్వాదించి, శకటాసురుని కాలు చాచి ఒక్క తాపు తన్ని సంహరించిన వాడునూ, తెల్లని ఆదిశేషునిపై పరుండి జగత్కారణుడైన శ్రీమన్నారాయణుని హృదయంలో నిలిపిన మునులు



యోగులు మెల్లగా లేచి హరి, హరీ అని చేయు పెద్ద ధ్వని మా హృదయంలో జొరబడి చల్లబరిచి మమ్ములను మేల్కొలిపినది. నీవు కూడా లేచిరమ్మ.

## 7

అవతారిక ః

ఇక రెండవ గోపికను నిద్ర లేపుచున్నారు. శ్రీకృష్ణుడన సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు. ఆయనను తలచుచు జీవించుట సౌభాగ్యము. ఆయన మధుర కంఠ స్వరము వినుట వలన వర్ణించలేని అదృష్టము. ఆయన పాద స్పర్శ లభించుట కోటి జన్మల పుణ్యము. ఇక ఆయన అనురాగం లభించడంకన్న జీవి కోరుకునేది వుందా? అట్టి శ్రీకృష్ణుని తాకు అదృష్టం కలుగుతుంటే నిద్రా పిశాచం పట్టుకుందే అని బాధ కలుగుతుంది. పండిత పామర భేదం నాగరికులకు గాని జగన్నాధుడైన శ్రీహరికి లేదు. తేజస్వినీ అని పిలుచుచూ ఆమెను లేపు యత్నము జరుగుచున్నది.



7 పాశురము ః

కీశుకీ శెన్ఱెంగు మానై చ్చాత్తన్ కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో పేయ్ ప్పెణ్ణే !
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప క్కైపేర్తు,
వాశనఱుంగు ళాయ్చ్చియర్, మత్తినాల్
ఓశైప్పడుత్త త్తయిరరవమ్ కేట్టిలైయో
నాయకప్పెణ్పిళ్ళాయ్ ! నారాయణన్ మూర్తి,
కేశవనై ప్పాడవుమ్ నీ కేట్టే కిడత్తియో,
తేశముడైయాయ్ ! తిఱవేలో రెమ్బావాయ్ 7

సీ॥ పక్షుల కువకువ పలుకుల ధ్వని నీవు
వినలేదె? తెలవారె వెర్రి పిల్ల!
చేతులూపుచు చిల్క సిగపూలు రాలును
తాళి, కాసుల పేర్లు ధ్వనిని జేయు
పరిమళమయ కేశ పాశాలు గల స్త్రీలు
పెరుగు చిల్కెడి సడి వినరె మీరు

నాయకీ! అన్నిటన్ నారాయణుండుండి
నియమించు మాయచే నిలిచి వెనుక
పామర జనులకు భాగ్యమౌ కనులకు
జూపించు చున్నాడు సులభగతిని

తే॥ ఆశ్రయించిన వానిని అరియునైన
శ్రమకు ఓర్చుచు గాచు కేశవుడితండు
కీరితించుట వినికూడ పరువువీడి
రావు, తేజస్వినీ! తెరు నీవు తలుపు

తాత్పర్యము :

భరద్వాజ పక్షులు తెలవారుతుంది అనగా కీచు కీచు మనే అరుపులతో పలుకరించుకొని మాట్లాడు కుంటున్నట్లు ధ్వని చేస్తాయి. ఆ ధ్వని వినబడుటలేదా? ఓ పిచ్చి పిల్లా! నీ మెడలో తాళిబొట్టూ, కాసుల పేరూ ధ్వని చేసే విధంగా చేతులు ఊపుతూ, తలలోని పూలు కేశపాశాలలో చిక్కి పరిమళాలు జిమ్ముతుంటే గోపీ భామలు కవ్వంతో పెరుగు చిలుకుచున్నారు.



ఓ నాయకులారా! అన్నిటిలో వుండి వాటికి కనిపించక, ఆధారమై నియామకుడై, ఆత్మ రూపుడైన నారాయణుడు పామరులు కూడ చర్మ చక్షువులతో తెలుసుకొనగల రూపము దాల్చియున్నాడు. మన శత్రువులను తన శ్రమకోర్వక హింసించు, ఆ కేశవుడు కేశిని నిర్దయగా వధించిన ఘనుడు. మేము పెద్దగా ఆయనను కీర్తించుచున్నాము. వినికూడ నీవు పరుండి ఉన్నావు. ఓ తేజస్వినీ! తలుపులు తెరువుము.

## 8

అవతారికః

ఇంతవరకు మేల్కొనిన ఇద్దరు గోపికలు ఇంకొక గోపికను లేపుటకు యత్నించు చున్నారు. వ్రత సాధనము లిచ్చేవాడు, వ్రత విధానము తెలిపేవాడు, స్వయంగా ఆ దేవ దేవుడే. ఈ అవకాశం జారవిడుచు కోవటం తగునా? నిద్ర నాశ్రయించి ఆ అవకాశం వదులుకోవటం అవివేకం కదా. తమమీద ఇంత మర్యాద ఆప్యాయత చూపించే ఆ శ్రీకృష్ణుని పొందలేక పోవటం అవివేకం కదా!



8 పాశురముః

కీళ్వానమ్ వెళ్ళెన్ఱు ఎరుమై శిఱువీడు
మేయ్వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ళ పిళ్ళైకళుమ్
పోవాన్ పోకిన్ఱారై ప్పోగామల్ కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందునిన్ఱోమ్, కోదుకలముడైయ
పావాయ్ ! ఎళున్దిరాయ్ పాడిప్పఱై కొండు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాదిదేవనై చ్చెన్ఱు నాం శేవిత్తాల్
ఆవా వెన్ఱారాయ్న్దు అరుళేలో రెమ్బావాయ్

సీ॥ లలన! తూరుపు దిక్కు తెలవారుచున్నది
బీడులో గేదెలు విడువబడెను
తక్కిన గోపికల్ తాము వ్రతస్థలి
వెళ్ళగా వచ్చితిన్ పిలువ నిన్ను
కౌతుకంబెంతయో కలదాన! లేచిరా
వాకిట నున్నాము వనిత! రావె



వ్రతమును మొదలిడ వ్రత సాధనము బొందు
ముందు, కీర్తింతుమా ముర దమనుని
చాణూరు, ముష్టికున్ చంపిన కేశవున్
దేవాది దేవుని సేవజేయ

తే॥ అయ్యయో! మీరె వచ్చిరే, అనుచు తాను
బాధపడి, మనకున్నట్టి బాధ దీర్చి
మంచి చెడ్డలు దెలిసిన మాధవుండు
తన కటాక్షము జూపును తరుణి! వినుము.

తాత్పర్యము :

తూర్పుదిక్కు తెల్లబార బోవుచున్నది. బీడులో మేయుటకు వదలబడిన గేదెలు, విచ్చల విడిగా తిరుగుచున్నవి. తక్కిన గోపికలందరు వ్రతస్థలమునకు బయలుదేరగా వారిని ఆపి, నీ వాకిటిలో నిలిచి నిన్ను పిలుచుటకు వచ్చితిమి. ఓ కౌతకము గలదానా! శ్రీకృష్ణ భగవానుని గుణములు కీర్తించి వ్రతము నారంభించి వ్రత సాధనములను పొంది, కేశి పీచమడంచిన, చాణూర

ముష్టికులను గొప్ప మల్లులను వధించిన వానిని, దేవాది దేవుని సేవించినచో, ప్రేమతో అయ్యో! అయ్యో! మీరే స్వయముగా వచ్చినారా! అని బాధ జెంది మన యోగ క్షేమాలను విచారించి కటాక్షించును.

## 9

అవతారిక :

ఇప్పుడు గొప్ప శ్రీమంతురాలయిన గోపిక నిదుర లేపబడుచున్నది. ఈమె, లేపుచున్న గోపికకు ఆ అమ్మాయికి అత్త కూతురే. అందుకని కొంచెం ఎక్కువ చనువుతో దెప్పి పొడుస్తున్నది. గర్భ దరిద్రులైనా, ఆగర్భ శ్రీమంతులయినా ఆ గోవిందునకు అందరూ సమానమే. అద్దాల మేడల్లో యుండేవారు, పూరి గుడిసెల్లోనివారూ, ఆయనకు సమానమే. ఆయన మాయ అర్థం కాక మాయావి అంటుంటారు, గాని మన బలహీనతలకి ఆయన్ని నిందించడం ఏం న్యాయం ?



9 పాశురము :

తూమణిమాడత్తుచ్చుత్తుమ్ విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్ కణ్ వళరుమ్
మామాన్మకళే ! మణిక్కదవమ్ తాళ్ తిఅవాయ్,
మామీర్ ! అవళై యెళుప్పీరో, ఉన్మగళ్ దాన్,
ఊమైయో ? అన్ఱి చ్చెవిడో, అనన్దలో ?
ఏమప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో ?
మామాయన్ మాదవన్ వైగున్దన్ ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్. 9

సీ॥ స్వచ్ఛమౌ నవరత్న జాతిమణులతోడ
ఈ మేడ గట్టిరి ఇంతి జూడు
సుఖమైన శయ్యపై చుట్టూత దీపాలు
వెలుగుచున్నవి కదా వెలది ఇచట,
అగరు ధూపమ్ములు అందించపరిమళాల్
అత్తకూతురు! నిద్ర కంతులేద?



తీయవె గడియను తెరువవె తలుపులు
లేపవే అత్తమ్మ! లేపు సుతను
మూగదా? చెవిటిదా? రోగమా? యెవరైన
కదలరాదని నార కావలుంచి?

తే॥ మంత్రమేసిర? నిదురించ మాయతోడ
మాధవా! మహా మాయావి! మమ్ముయేలు
స్వామి! వైకుంఠవాసియన్ నామములతొ
వాని గీర్తించి, లేపవే వదల నిదుర

తాత్పర్యము :

స్వచ్ఛమైన మణులు రత్నాలు పొదిగిన అద్దాల మేడలోని అందాల భామ నిద్రలేవబడుచున్నది. సుఖప్రదమైన ఆమె పానుపు చుట్టూ దీపాలు వెలిగించబడి యున్నవి. ఆ గదిలో అగరు పరిమళాల ధూమము ఆవరించి యున్నది. అటువంటి శయ్యపై నిదురించుచున్న ఓ అత్త కూతురా! నీగది తలుపుల గడియ తీయుము. ఓ అత్తా! నీవైన మీ అమ్మాయిని లేపరాదా? నీకూతురు మూగపిల్లా?



లేక చెవిటిదా? ఏమైన రోగిష్టిదా? ఎవరైన కదలకుండ కావలి యున్నారా? పోనీ గాఢనిద్ర పట్టిందా? కాక ఎవరైన కదలకుండ మంత్రం వేసినారా? నీవు ఆ శ్రీకృష్ణుని, మహా మాయావీ! మాధవా! వైకుంఠ వాసా! అని వివిధ నామములతో కీర్తించి ఆమె నిద్రలేచునట్లు జేయుము.

## 10

అవతారిక :

ఇపుడు మరియొక గోపిక వద్ద జేరి నిదుర లేపు చున్నారు. ఈమెకు నిద్ర కొంచెం ఎక్కువే. కానీ అందరికీ ప్రియ సఖి అయినందువల్ల కొంచెం ఎక్కువగా బ్రతిమాలుతున్నారు. చనువుగా కుంభకర్ణుడి చెల్లెలా అనిగూడ సరసమాడుతున్నారు. ఒకవేళ తమకంటే ముందే వెళ్ళి శ్రీకృష్ణుని పూజించిందేమోనని అనుమానం పడుతున్నారు. అమాయకులనుకునే గొల్లకన్నెలకు అంతరంగంలో యెంత గడుసరితనం ఉంటుందో చూడండి.

10 పాశురము

నోత్తుచ్చువర్క్కమ్ పుగుగిన్ఱ అమ్మనాయ్ !
మాత్తముమ్ తారారో వాశల్ తిఱవాదార్,
నాత్తత్తుళాయ్ముడి నారాయణన్, నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్ పుణ్ణియనాల్, పణ్డోరునాళ్,
కూత్తత్తిన్ వాయ్వీళ్న్ద కుమ్భకరణనుమ్,
తోత్తుమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో,
ఆత్త అనన్దలుడై యాయ్ ! అరుంగలమే !
తేత్తమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్.

సీ॥ మేము రాక మునుపె నోము నోచితివేమొ
సుఖమున నుంటివి సుదతి ఇట్లు
తలుపు తీయవు సరే తల్లి! మాట్లాడవే
నారాయణుని గొల్వ నయము కలుగు
తులసి మాలలసౌరు తోచె కిరీటమై
హరిమెచ్చు పరిమళ భరితమాయె



మంగళంబున పాడ మామీద దయజూపు
పూని 'పర' నొసంగు పుణ్యమూర్తి
అతనిచే హతుడైన ఆ కుంభకర్ణుండు
నిద్ర నొసంగెనా నీకు ఓడి?

తే॥ నిదుర లేవవే మైకము నీకు తగదు
తేరి రావమ్మ తలుపును తెరువుమమ్మ
నోటి ముత్యాలు రాలునా నోరు దెరువు
మాటలాడవె ఒక పరి మంజువాణి!

తాత్పర్యము :

ఇంత సుఖముగా నిద్ర బోవుచున్నావు. ఓ తల్లీ! ఒకవేళ నీవు మాకంటె ముందే లేచి నీ నోము పూర్తి చేసుకున్నావా? తలుపు తెరువక పోతే పోనీ ఒకమాట యైనా పలుకరాదా? పరిమళాలు విరజిమ్మే తులసిమాలలు కిరీటమున, అలంకరించుకున్న ఆ నారాయణుడు మేము మంగళము పాడిన 'పర' అనువాయిద్యము నిచ్చునట్టి పుణ్యమూర్తి. పోనీ



ఒకవేళ, మునుపొకనాడు అతనిచే మృత్యువులో బడవేయబడిన ఆ కుంభకర్ణుడు నీ చేతిలో ఓడిపోయి తన నిద్రను నీకర్పించెనాయేమి? నీమైకం వదిలి ఇకనైనా నిద్రలేచి తేరుకుని వచ్చి తలుపు తెరువుము. నోరు విప్పి మాట్లాడు.

## 11

అవతారికః

ఇంకొక శ్రీమంతురాలైన గోపికను లేపుతున్నారు. ఆమె చాల అందమైనది. కవులు వర్ణించే అందం ఆవిడ స్వంతం. ఆవిడకు చాల ఆవులు, దూడలు కలవు. అర్థంలేని బద్ధకం కలది. ఇల్లంతా బందుగులు మిత్రులతో కలకలలాడుతుంటే కూడా ఆవిడ నిద్రబోతున్నది. ఇక ఆవిడ ఆ గోవుల పాలు ఎప్పుడు పిండుతుంది? లేగల కడుపులెప్పుడు నిండుతాయి? ఈ నిద్రాదేవి యెప్పుడు లేస్తుంది?



11 పాశురము

కత్తుక్కఱవై క్కణంగళ్ పలకఱన్దు,
శెత్తార్ తిఱలళియచ్చెన్ఱు శెరుచ్చెయ్యుమ్,
కుత్త మొన్ఱిల్లాద కోవలర్ దమ్ పొఱ్కొడియే !
పుత్తరవల్గుల్ పునమయిలే ! పోదరాయ్,
శుత్తత్తుత్తోళిమా రెల్లారుమ్ వన్దు, నిన్
ముత్తమ్ పుకున్దు ముకిల్ వణ్ణన్ పేర్పాడ,
శిత్తాదే పేశాదే శెల్వ ప్పెండాట్టి, నీ !
ఎత్తుక్కుఱంగుమ్ పొరుళేలో రెమ్బావాయ్,

సీ॥ అరిబలం బంతమౌనట్లు పోరాడేటి
గోప కులశ్రేష్ఠ గుణ నిధాన,
ఇంతి! బంగరు తీగ! యెరుగవు దోషంబు
పాములా ఆడును బాల పిరుదు
అడవి నెమలి వలె అలరెడి కేశపు
బంధము కలదాన వడిగ లెమ్ము

లేగదూడలుగల ఆగోవులన్ జేరి
వాటికి మేలుగా పాలు పితుకు

తే॥ బందుగులు, చెలుల్ వచ్చిరి అందరిచట
నీదు ముంగిట నిలిచిరి నీల మేఘ
శ్యాము గీర్తించ, సడిలేదె? అతివ నీకు
'అర్థ' మున్నను యీ నిద్ర కర్థమేమి?

తాత్పర్యము :

తమ శత్రువుల బలం నశించునట్లు పోరాడగలిగిన యాదవ వంశములో దోషరహితగా జన్మించిన, ఓ బంగారు తీగా, పుట్టలోని సర్పమువలె కదిలెడి పిరుదులు గలదానా! అడవి నెమలి వంటి నల్లని కేశ పాశములు కలదానా! ఇకనైన లేచిరా. మందలో నున్న లేగదూడలు గల ఆవుల పాలు పితుకుము. నీ బంధువులు, చెలియలు అందరు వచ్చి యున్నారు. వాళ్ళంతా నీముందు నిలుచుని యున్నారు.



వాళ్ళంతా నీలమేఘ శ్యాముడైన శ్రీకృష్ణుని కీర్తించుటకు వచ్చిరి. నువ్వు ఉలుకు పలుకులేక పరుండిపోయావు. ఎంత ధనికురాలవైనా ఇంత అర్థం లేని నిద్ర తగదు.

## 12

అవతారిక :

ఇక పెక్కు గేదెలు, లేగలు గల ఒక శ్రీమంతుని చెల్లెలిని నిదుర లేపుటకు యత్నించు చున్నారు. గేదెలు చిక్కటి పాలు గడ్డపెరుగు ఘుమఘుమ సువాసననిచ్చు నేతిని ఈయగలవు. గేదెలున్నవారు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సంపాదించి శ్రీమంతులవుతారు. ధనబలంచే వారు వృధా అగుచున్న పాలను కూడ లెక్క చేయరు. గర్విష్ఠియైన రావణుని చంపిన ఆ శ్రీరామ చంద్రుడే తానైన ఈ శ్రీకృష్ణుని కీర్తించడానికి కూడా నోరు పెగలుటలేదేమి? అని అబ్బుర పడుతున్నారు తక్కిన గోపికలు.



12 పాశురము

కనైత్తిళం కత్తెరుమై కన్ఱుక్కిరంగి,
నినైత్తు ములైవళియే నిన్ఱుపాల్శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నఱ్చెల్వన్ తంగాయ్ !
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శివత్తినాల్ తెన్నిలంగైక్కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ్ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్ 12

సీ॥ పాలు పితుకుటకు పనివారు కరువయి
గేదెలు లేగలన్ మదిని దలచి
పాలు కుడుచు చున్నవా యను భ్రమజేత
పొదుగులు నిండగా యొదలు మురియ
పాల ధారలు కారి నేలంత తడువగా
ఇల్లంత బురదయ్యె నిట్లు జూడ



సిరులున్న శ్రేష్ఠుని చెల్లెలా! తలపైన
పడుచుండగా మంచు వాకిలందు

తే॥ దండ చేబూని నిలిచాము, మండిపడుచు
దక్షిణపు లంకపతి జంపు దాశరధిని
కీరితించగ విప్పవే తరుణి! నోరు
తెలిసెనీ లోకమంతయు, వలదు నిదుర.

తాత్పర్యము :

పాలు పితుకు గోపాలురు రాక బలిష్ఠమైన గేదెలు తమ లేగదూడలను తలచుకొని అవి వచ్చి తమ పొదుగుల నుండి పాలు త్రాగుచున్నట్లు ఊహించగా గేదెలకు పాలు కారిపోయి ఇల్లంతా తడిసి రొచ్చు రొచ్చయి బురదయింది. అంత నిర్లక్ష్యంగల సంపన్నుని చెల్లెలా! మంచు కురిసి తల తడుస్తున్నా మేము నీ వాకిట ముందు పూదండపట్టుకుని నిలిచి యున్నాము. దక్షిణ దిక్కున గల లంకా నగర యేలికైన ఆ రావణునిపై ఆగ్రహము జెంది సంహరించిన ఆ

మనోభిరాముని కీర్తించినా గూడా నీనోరు విప్పి మాట్లాడవేల? లేవవా? ఇదేమి నిదుర. లోకమంతా తెలిసి పోయింది గదా!

## 13

అవతారిక ః

ఈ గోపికల ఆరాధనకు శ్రీకృష్ణుడైనా శ్రీరామచంద్రుడైన తేడాలేదు. రాముడే వీరికి శ్రీకృష్ణుడు. చుక్కపొడిచే లోపుగా లేచి పనినారంభించడం పల్లె జనులకు పరిపాటి. సూర్యోదయందాక వారు వేచి యుండరు. ఓ అమ్మాయీ ఈరోజు ధనుర్మాసంలో మంచిరోజు. దొంగనిద్ర మాని తమందరితో ఆనందంగా గడుపమని అడుగుతున్నారు గోపికలు. స్నేహబంధం కంటే ఇంకేదీ ఆనందం ఈయజాలదు.



13 పాశురము

పుళ్ళిన్ వాయ్ కీణ్డానై ప్పొల్లావరక్కనై
క్కిళ్ళిక్కళైన్దానైక్కీ ర్తిమై పాడిప్పోయ్
పిళ్ళైకళెల్లారుమ్ పావనెక్కళమ్బుక్కార్
వెళ్ళియెళున్దు వియాళ ముఱంగిత్తు
పుళ్ళుమ్ శిలుమ్బినకాళ్ పోదరిక్కణ్ణినాయ్
కుళ్ళక్కులిర క్కుడైన్దు నీరాడాదే,
పళ్ళిక్కిడత్తియో పావాయ్ నీనన్నాళాల్
కళ్ళమ్ తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్ 13

సీ॥ పక్షిగా మారిన బకుని నోటిని జీల్చి
కృష్ణుండు తనతోటి గాచె మనను
లీలగా రావణు తలలను ఖండించు
పారవేసిన రామభద్రు ఘనత
పాడి వ్రతస్థలిన్ బాలికల్ జేరిరి
భ్రమరంబులన్ దాచు పద్మనయన



శుక్రుండు ఉదయించె జూపట్టడు గురుండు
పక్షుల కువకువల్ పలుకరించె

తే॥ విరహ తాపము వీడగ వలదె జలక
మాడి, శయనించ మేల్గాదు పడక జేరి
మంచి రోజిది కపటము మానుమమ్మ!
కలిసి రావమ్మ ముదముగా కొలువ హరిని

తాత్పర్యము ః

బకాసురుడనే రాక్షసుడు కొంగ రూపంతో శ్రీకృష్ణుని మింగి చంపాలని ప్రయత్నించాడు. స్వామి వాడి నోటిని చీల్చి సంహరించి తనని కాపాడు కోవటమే గాక గోపాలురనందరినీ కాపాడాడు. అదే విధంగా, ఆటలాగ రావణాసురుడి పది తలలను ఖండించి పారవేసిన ఆ శ్రీరామచంద్రుడి గొప్పతనం కీర్తించి వ్రతస్థలమునకు అమ్మాయి లందరు జేరిరి. తుమ్మెదలు తమలో దాగి ఉన్నట్టి పద్మముల బోలిన కన్నులు కలదానా! తెల్లవారు జామున



జూపట్టు శుక్రుని (గ్రహము) దర్శనమవుతున్నది గురుడు అస్తమిస్తున్నాడు. (తెల్లవారటానికి ఇదే సంకేతం) పక్షుల కువకువలు పలుకరిస్తున్నవి. ఓ గోపికా! నీ విరహతాపం తీరుటకు జలకమాడి మళ్ళీ నీశయ్యపై పరుండి నిద్రించటం నీకు తగునా? ఇవ్వాళ మంచిరోజు. నీ దొంగ నిద్ర మానితే సంతోషంగా శ్రీకృష్ణుని సేవించెదము. మామాట వినుము.

## 14

అవతారిక ః

ధనుర్మాస దీక్షలో గోపికలుంటే, స్వామి నిరంతర దీక్షలో వుండే సన్యాసులు ఆలయాలకు ఆరాధనకెలా వస్తున్నారో ఒక గోపికను లేపుతూ తక్కిన గోపికలు చెప్పుచున్నారు. నిద్ర లేపమని అడిగి తీరా లేపితే లేవని వాళ్ళమీద యెవరికైన కోపం రాదా? అందుకని సిగ్గులేని దానా అని తిడుతున్నారు. ఆ స్వామిని వర్ణిస్తూ నిద్రలేవవే అని అంటున్నారు.

14 పాశురము

ఉజ్గళ్ పుళక్కడై త్తోట్టత్తు వావియుళ్
శెజ్గళునీర్ వాయ్ నెగిళ్న్దు ఆమ్బల్ వాయ్ కూమ్బినకాణ్,
శెంగల్ పొడిక్కూఱై వెణ్బల్ తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శంగిడువాన్ పోకిన్ఱార్,
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్ వాయ్పేశుమ్
నంగాయ్ ! ఎళున్దిరాయ్ ! నాణాదాయ్ ! నావుడైయాయ్ !
శంగొడు శక్కర మేన్దుమ్ తడక్కైయన్,
పంగయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్. 14

సీ॥ విరిసెను మీ ఇంటి పెరటి బావిలొ ఎఱ్ఱ
నళినముల్, ఆరీతి నల్ల కలువ
పూలును ముకుళించె, పూనిజేగురు రంగు
రాళ్ళపొడిగ దోచు రమ్యమైన
కాషాయ వస్త్రాల గట్టిన సాధువుల్
కుంచెకోలలు దాల్చి గుళ్ళు జేర
ఆరాధనలకు వారందరు వెడలిరి
నీవు జెప్పితివిగా నిదురలేప



తే॥ మాటకారి! ఓ నిర్లజ్జ! మాను నిదుర
గూడి, పరిపూర్ణురాల! మా కొరత దీర్చు
శంఖ చక్ర హస్తుని, సువిశాల బాహు
పుండరీకాక్షు కీర్తించ పొలతి! రావె

తాత్పర్యము :

మీ ఇంటి పెరటిలో ఉన్న బావిలో ఎఱ్ఱటి తామర పూలు విరిసి యున్నవి. నల్లటి కలువ పూలు ముకుళించుకు పోతున్నాయి. తెల్లవారుతోంది కదా. ఎఱ్ఱటి జేగురు రంగు రాళ్ళ పొడిని అద్దినట్లున్న కాషాయ వస్త్రాలు ధరించి తెల్లని పలు వరుసగల సన్న్యాసులు కుంచెకోలలు ధరించి ఆలయముల కేతెంచిరి. ఓ మాటకారీ! సిగ్గులేనిదానా! నిన్ను నిద్రలేపమని మాతో జెప్పి, మేము నిద్రలేపితే లేవడం లేదు. ఓ పరిపూర్ణురాలా! నీ నిద్ర చాలించి, శంఖ చక్రధారి, సువిశాల బాహుడు అయిన పుండరీకాక్షుని, మాతో గలిసి కీర్తించుటకు రమ్ము.



15

అవతారిక :

ధనవంతుల ఆడపిల్లలలో యుండే దర్పం, విసుగు, పుల్ల విరుపు మాటల ధోరణి ఈ లేపబడుతున్న అమ్మాయి గొంతులో వినిపిస్తున్నవి. కాని స్నేహితురాళ్ళను కాదని ఒంటరిగా వుండలేదు. ధన తారతమ్యాలుండే సంఘంలో ఇటువంటి మాటలు తరచు వినవస్తుంటాయి. ఆఖరికి నేనేం చెయ్యాలో చెప్పండే నన్ను ఇక ఏడిపించకండి అంటుంటే ఆ శ్రీకృష్ణుని కీర్తించడానికి రమ్మంటున్నారు. ఆ స్వామి ఎటువంటివాడు ఆ వర్ణనే ఈ పాశురములోని సుగంధం. త్వరగా ఆస్వాదించాలి. ప్రశ్నోత్తరాలవలె సాగు ఈ పాశరములో నిదుర లేపుటకు వచ్చిన గోపికలకు నిద్రలేపబడుచున్న గోపికకు మధ్య ఇది సంవాదముగా జరుగుచున్నది. ఏకవచనంలో గోపికలు పలికితే బహువచనంలో నిద్రలేపబడుచున్న గోపిక పలుకుచున్నది.



15 పాశురము :

ఎల్లే ! ఇళంగిళియే ! ఇన్నమ్ ఉఱంగుదియో!
శిల్లెన్ఱ్ అళైయేన్మిన్ నంగైమీర్ ! పోదరుకిన్ఱేన్
వల్లై ఉన్కట్టురైకళ్ పండేయున్ వాయఱిదుమ్
వల్లీర్కళ్ నీంగళే నానేదా నాయిడుక,
ఒల్లైనీపోదాయ్ ! ఉనక్కెన్న వేఱుడైయై,
ఎల్లారుమ్ పోన్దారో ? పోన్దార్ పోన్దెణ్ణిక్కొళ్,
వల్లానై కొన్ఱానై మాత్తారై మాత్తళిక్క
వల్లానై, మాయనై ప్పాడేలో రెమ్బావాయ్. 15

సీ॥ ఓ లేత చిలుకమ్మ వలె తీయనౌ గొంతు
కలదాన ఎందుకీ గాఢ నిదుర?
నిందైన భామలూ! నేవచ్చెదను పొందు
మనసు చీకాకయ్యె మాటలొద్దు
చాలనేర్పరివిలే చాలించు ఓ పిల్ల!
నీమాటచతురత మేమెరుగమె?

కఠినాత్మనే నేను కడునేర్పరులు మీరు
ప్రత్యేకతేమింక బాల నీకు
ఏకాంతమును వీడి ఇటురావె ఓపిల్ల!
అందరూ వచ్చిరా అమ్మలార!
వచ్చిరే నువుకూడ బాల! లెక్కింపుము,
చెలులార! నేనేమి చేయవలెను?

తే॥ కువలయాపీడమనునట్టి గొప్ప కరిని
బలముగలదాని జంపిన, వైరి దర్ప
ములను అణగించు మాయావి మురవిరోధి
వాసుదేవుని కీర్తించ పడతిరమ్ము

తాత్పర్యము :

బయట నున్న గోపికలు ప్రశ్నిస్తారు. చిట్టి చిలుకమ్మవలె తీయనైన కంఠస్వరం కల ఓ అమ్మాయీ! నీకు ఈ మొద్దు నిద్ర యెందుకు?



లోనయున్న గోపిక జవాబిస్తున్నది. పూర్ణులగు గోపికలారా! నా మనస్సు చీకాకుగా యుంది. మీమాటలతో ఇంకా చికాకు పరచకండి. నేనే వస్తాను.

అబ్బో! నీవు జాణవులే. నీ మాటల్లో చాతుర్యం మాకు ముందే తెలుసులే.

సర్లెండమ్మా మీరే నేర్పరులు. (నెమ్మదస్తులు) నేనే కఠినురాలను.

అసలు నీ ప్రత్యేకతేమిటే? ఏకాంతంగా యెందుకుంటావు? త్వరగా రా.

మీరంతా వచ్చారా?

అంతా వచ్చార్లే, కావాలంటే లెక్కబెట్టుకో.

సరే నేనువచ్చి యేం చేయాలో చెప్పండి.

బలిష్టమైన కువలయాపీడమనే మదపుటేనుగును జంపిన, శత్రు గర్వాపహారియు, మాయావియు అయిన ఆ మురారిని, శ్రీకృష్ణుని కీర్తించెదము రమ్ము.



# 16

అవతారిక :

ఇంతవరకు పదిమంది గోపికలు నిద్రలేపబడిరి. వీరందరూ 'పర' అను వాయిద్యము గైకొనుటకు శ్రీకృష్ణుని భవనమునకు చేరిరి. దాని యజమాని గోపాలుర నాయకుడు శ్రీకృష్ణుని తండ్రి అయిన నందగోపుడు. మాణిక్యాలతో నిర్మించబడిన ఆ భవంతి రంగు కృష్ణయ్యరంగు. మాణిక్యాల వలె కఠినమైన ద్వారపాలకులే కావలి ఉన్నారు. జెండాను ధరించిన ఆ ద్వారపాలకుని గోపికలు వేడుకుంటున్నారు. ఆదిలోనె హంసపాదు అన్నట్లు ఇంకా లోపలికి పోకముందే తిరస్కారం వద్దని వేడుకుంటున్నారు.



16 పాశురము :

నాయగనాయ్ నిన్ఱ నన్దకోపనుడైయ
కోయిల్ కాప్పానే ! కొడిత్తోన్ఱుమ్ తోరణ
వాశల్ కాప్పానే ! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్,
ఆయర్ శిఱుమియరోముక్కు, అఱైపఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్‌నేర్‌న్దాన్,
తూయోమాయ్ వన్దోమ్ తుయిలెళ఼ప్పాడువాన్
వాయాల్ మున్న మున్నమ్ మాత్తాదే అమ్మా ! నీ
నేశనిలైక్కదవమ్ నీక్కేలో రెమ్బావాయ్ 16

సీ॥ నాయకుడై యొప్పు నందగోపు భవన
రక్షకా! జెండాతొ లక్ష్యమెంచు
ద్వార పాలక! మణిద్వార బంధంబుల
గడియతెరువుమయ్య కరుణ జూపి
గొల్లబామలము మాకున్ ధ్వని జేసేటి
పరయను వాద్యమున్ బాసజేసె

మణివర్ణుడౌ హరి మాయావి, పరమాత్మ
బాసజేసెను గాన వచ్చినాము.

తే॥ నేడు పరిశుద్ధులమ్మయి నిదుర లేప
పాడ సుప్రభాతంబును వచ్చినాము,
నీదు నోటితో మునుముందె కాదనకుము
ప్రేమ పూర్ణ ద్వారములు నీవే తెరువుము.

తాత్పర్యము :

ఏలికయైన నందగోపుని భవనమున అందమైన జెండాతో కనిపించే ద్వారపాలకా! దయచేసి ఆ మణిమయ, రత్నఖచిత కవాటముల గడియను దయజూపి తెరువుము. మేము అతి సామాన్యమైన గొల్లభామలము. మాకు స్వయంగా శ్రీకృష్ణుడే 'పర' అనే వాయిద్యమును ఇచ్చెదనని మాట యిచ్చాడు. మాణిక్యపు కాంతిగల ఆ నల్లనయ్య, మాయావి, పరమాత్మ. నిన్ననే మాకు ఇస్తానని బాసచేశాడు.



ఆ స్వామిని సుప్రభాతం పాడి నిద్రలేపుదామని, పరిశుద్ధంగా స్నానం జేసి వచ్చాము. నీవు ముందుగా మామాటకూడ వినకుండా 'వద్దు' అనకు. ప్రేమపూర్ణమైన ఆ ద్వారములను తెరువుము.

## 17

అవతారిక :

ద్వార పాలకుని మంచి చేసుకుని చివరికి నందగోపుని భవనంలో చేరారు గోపికలు. మునుముందు, నాయకుడైన నందగోపుని, తరువాత చిగురు బోడియైన యశోదను, తరువాత బుడత వామనుడై వచ్చి త్రివిక్రముడై పెరిగి మూడు లోకాలను తన పాదాలతో కొలిచిన స్వామిని, తుట్టతుదకు బలరామ దేవునీ కీర్తించి పాడి నిద్రలేపుచున్నారు. వారొక్కరి వర్ణన మనోహరం. గోపికలు అక్కడకు వచ్చిన ముఖ్యోద్దేశ్యం పరమాత్ముడైన శ్రీకృష్ణుని కీర్తించుటయే. అదే కదా మోక్ష మార్గం.



17 పాశురము :

అమ్బరమే ! తణ్ణీరే ! శోఱే ! అఱమ్‌శెయ్యుమ్
ఎమ్బెరుమాన్ ! నన్దగోపాలా ! ఎళున్దిరాయ్
కొమ్బనార్కెల్లామ్ కొళున్దే ! కులవిళక్కే !
ఎమ్బెరుమాట్టి ! యశోదాయ్ ! అఱివుఱాయ్ !
అమ్బర మూడఱుత్తు ఓంగియులకలన్ద
ఉమ్బర్‌కోమానే ! ఉఱంగాతె ఎళున్దిరాయ్
శెమ్‌పొఱ్కళలడిచ్చెల్వా ! బలదేవా !
ఉమ్బియుమ్ నీయు ముఱంగేలో రెమ్బావాయ్.

సీ॥ వలువలు, చల్లని జలకంబు, అన్నముల్
ధర్మబుద్ధితొ మాకు దానమొసగు,
నందగోపా! మాకు నాయకా! మేలుకో,
ప్రబ్బలిచెట్టులా వంగియున్న
మేనులు గలిగిన మేటి భామినులలో
చిగురంటి స్వామినీ! శ్రేష్ఠమైన



మాకులమందున మంగళదీపమై
శోభిల్లునట్టి యశోద! లెమ్ము,
గగనమంత పెరిగి జగము లాక్రంబించి
పాదాలతో గొల్చు పరమపురుష!

తే॥ నిత్య సూరినాయక! నీకు నిద్రతగదు,
ఎర్రబంగారు కడియాలు యెనసిదాల్చి
నట్టి బలరామ! శ్రీమంతుడైన వాడ!
సోదరుడు నీవు మేల్గొన శుభము మాకు.

తాత్పర్యము :

మాకు బట్టలు, నీరు, అన్నములను నిస్వార్థంగా ధర్మబుద్ధితో దానము జేయు మా నాయకుడవైన నందగోపరాజా! నిదురలెమ్ము. ప్రబ్బలి చెట్టువలె వినయంగా వంగిన శరీరములుగల మేలైన వనితలలో లేచిగురువంటి శ్రేష్ఠమైన స్వామినీ (యజమానులారా) ఓ యశోదాదేవి! మా గోపకులమున మంగళదీపమై విరాజిల్లుదానా

నిదురలెమ్ము. వామనావతారమున గగనమును చీల్చుకొని త్రివిక్రముడవై పెరిగి మూడడుగులతో నింగి, నేల, బలిచక్రవర్తి తలను ఆక్రమించిన ఓ నిత్య సూరినాయకా! నీకు ఈ నిద్రతగదు. ఎఱ్ఱ బంగారంతో శోభించు కడియాలను దాల్చిన ఓ బలరామా! నీవు, నీ తమ్ముడైన ఆ శ్రీకృష్ణుడు మేలుకుంటే మా ఆనందానికి అంతు వుండదు.

## 18

అవతారిక :

ఈ పాశురమున నందరాజు బలదర్పములు పొగిడి, అటువంటి వాని కోడలైన 'నప్పిన్నా' గురించి ప్రస్తుతించబడుతున్నది. రేపల్లెలో శ్రీమంతుడు నాయకుడు అయిన నందరాజు కోడలి సౌందర్యం వర్ణించబడుచున్నది. ఆ పిల్లని ఓ అమ్మాయీ మీ బావని కీర్తించటానికి సంతోషంతో త్వరగా తలుపు తెరు అంటున్నారు గోపికలు.



18 పాశురము

ఉన్దుమతకళిత్త నోడాద తోళ్ వలియన్
నన్దగోపాలన్ మరుమగళే ! నప్పిన్నాయ్ !
కన్దమ్‌కమళ్ఴుమ్ కుళలీ ! కడైతిఱవాయ్,
వన్దు ఎంగుమ్ కోళియళైత్తనగాణ్, మాదవి
ప్పన్దల్ మేల్ పల్‌కాల్ కుయిలినంగళ్ కూవినకాణ్,
పన్గార్‌విరలి ! ఉన్‌మైత్తునన్ పేర్‌పాడ,
శెన్దామరైక్కైయాల్ శీరార్ వళైయొలిప్ప
వన్దుతిఱవాయ్ మగిళ్‌న్దు ఏలో రెమ్బావాయ్. 18

సీ॥ మదము స్రవించెడి మదపుటేనుగు కన్న
బలశాలి, భుజబల భాగ్యశాలి
నందుని కోడలా 'నప్పిన్న'! పరిమళాల్
గుప్పెడి కొప్పుతో నొప్పుదాన!
కోళ్ళు వచ్చెల్లడ కూయుచు నున్నవి
గడియ తీయగ రావె కలికి! నీవు
మాధవీపందిరి పైకూయు కోయిలల్
పూబంతి చెయినిండ ఉన్నదాన!



తే॥ చేయి కెందామరన్ బోలె చేతికున్న
సొగసు గాజులు ధ్వనిజేయ సుందరముగ
రావె కీర్తించ మేము నీబావనిపుడు
ఇంతి! తలుపు తెరువు మమ్ము సంతసమున.

తాత్పర్యము :

మదము స్రవించుచుండు ఏనుగునకున్న బలము, గొప్ప బాహుబలము కలిగిన ఆ నందగోపుని కోడలివైన ఓ 'నప్పిన్నా!' సువాసన గుబాళించు కొప్పుగలదాన! తలుపు గడియ తీయుము. ప్రతిచోట కోళ్ళు వచ్చి కూయు చున్నవి. మాధవీలత అల్లుకున్న పందిరిపై కోయిలలు గుంపుగా కూయుచున్నవి.

బంతితో బిగిసిన వ్రేళ్ళు నిండిన పిడికిలి కలదాన! ఎఱ్ఱని తామరపూలవంటి హస్తములు చేతులందు సుందరమగు గాజులు సడిజేయు చుండగ వచ్చి నీబావ యొక్క నామస్మరణ పాటగా పాడుటకు ఆనందముగా తలుపు తెరువుము.



## 19

అవతారిక :

ఇక ఈ పదిమంది గోపికలు శ్రీకృష్ణుని భార్యయైన నీలాదేవిని నిదుర లేపుటకు యత్నించు చున్నారు. ఆమె కృష్ణస్వామిని ఒక్క క్షణమైన మేల్కొన నీయుట లేదని గోపికలు ఆరోపించుచున్నారు. నీలాదేవి సౌందర్యమును గోపికలు వర్ణించు విధము అద్భుతము. వారు స్వామిని కూడ శృంగార భావంతో వర్ణించి నిదుర లేపుచున్నారు. భగవంతుని శృంగారాన్ని వర్ణించటం జయదేవునిలాంటి కవులు ఎన్నుకున్న ఒక మార్గం. అద్భుతమైన స్వామి శృంగారాన్ని ఆండాళ్ వర్ణించే తీరు అద్భుతం.

19 పాశురము :

కుత్తువిళక్కెరియ క్కోట్టుకాల్ కట్టిన్మేల్
మెత్తెన్ఱ పఞ్చశయనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్,
వైత్తుక్కిడన్ద మలర్‌మార్ పా ! వాయ్ తిఱవాయ్,
మైత్తడంగణ్ణినాయ్ ! నీయున్ మణాళనై,
ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్ కాణ్,
ఎత్తనై యేలుమ్ పిరివాత్త కిల్లాయాల్,
తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్,

సీ॥ గుత్తి దివ్వెలు వెలుగుచునుండ, దంతపు
కోళ్ళున్న మంచాన కూడుకొనిన
ఐదులక్షణములు అమరిన పాన్పుపై,
గుత్తుల వంటి పూగుచ్ఛములను
సిగలోన దాల్చిన సిరుల నీలాదేవి
అందాల స్తనముల నానుకొనుచు
శయనించియున్న కేశవ! విశాలంబైన
వక్షంబుగలవాడ! పలుకవయ్య!
కాటుక చెదరిన కన్నులు గల భామ!
ఇదియేమి ముఖమంత ఇట్లయింది?
తే॥ నిద్ర మేల్కొన నీయవు నీదు మగని
స్వామి విరహము నోర్వంగ సాధ్యపడదె?
నీ స్వరూపమునకు ఇది నెలత! తగదు
నీ స్వభావము ఇదికాదు నిజము పలుక.

తాత్పర్యము :

దంతంతో చేయబడిన కాళ్ళుగల మంచానికి నాలుగు



మూలలందు గుత్తి దీపములు వెలుగుచున్నవి. దానిమీద పానుపు ఐదు లక్షణములు కలిగి యున్నది. ఆ పానుపు నెక్కిన నీలాదేవి గుత్తుల వలెనున్న పూగుచ్ఛములను సిగలోన ధరించిన శ్రీమంతురాలు.

ఆమె అందమైన స్తనములను ఆనుకుని పరుండిన శ్రీకృష్ణా! విశాలమైన వక్షస్థలము గలవాడా! మాతో మాట్లాడు. ఓ నీలాదేవీ! ఇదేమిటి నీ కన్నుల కాటుక చెదరి ముఖమంతా ఇట్లు అయింది. కృష్ణస్వామిని ఒక్క మారైన మేలుకొననీవు. స్వామి విరహము ఆమాత్రం ఓర్వలేవా? ఈ విధంగా జేయుట నీస్వరూపమునకు తగదు. నీ స్వభావము కూడ ఇది కాదు సుమా!

## 20

అవతారిక :

అయ్యవారి అనుగ్రహం కలుగవలెనంటే అమ్మగారి అనుగ్రహం ముందే కలుగవలెను. స్వామి ముప్పది మూడు కోట్ల దేవతలకే ప్రభువైనా, నీలాదేవి జగన్మోహన సౌందర్యానికి దాసుడు. (అని అజ్ఞానుల భావన). అందుకని ఆమెను మంచి చేసుకొంటున్నారు గోపికలు. తమతో స్నానం



చేయుటకు ఆమె భర్తని ప్రోద్బలము జేయుమని వేడుకుంటున్నారు. ప్రజాహిత కార్యక్రమంగా కనిపించే ఈ స్నానం. ఆ ప్రమదల మనోవాంఛెగదా. ఏదో విధంగా స్వామిని తాకితె చాలు. అదే ఆరాటం.

20 పాశురము

ముప్పత్తుమూ వరమరర్కు మున్శెన్ఱు,
కప్పమ్ తవిర్కుమ్ కలియే ! తుయిలెళాయ్
శెప్పముడై యాయ్ ! తిఱలుడై యాయ్ ! శెత్తార్కు
వెప్పంకొడుక్కుమ్ విమలా ! తుయిలెళాయ్,
శెప్పన్న మెన్ములై శెవ్వాయ్, శిఱుమరుంగుల్,
నప్పిన్నైనంగాయ్ ! తిరువే ! తుయిలెళాయ్
ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై,
ఇప్పోతే యెమ్మై నీరాట్టేలో రెమ్బావాయ్. 20

సీ॥ మూడు పదుల మీద మూడు కోట్లున్నట్టి
నిఖిల దేవతలంత నిలువ యెదుట
భయమును తొలగించు బలశాలి! ఆర్జవం
బును, కలిగిన వాడ! ఓ మురారి!



శౌరి! శత్రుల భీతి జ్వరముల బోద్రోలు
వాడ నిర్మల నీకు వలదు నిదుర.
స్వర్ణ కలశములే జవ్వని కుచములు,
తోయజాక్షి పెదవి దొండపండు.

తే॥ కలికి! సన్నని నడుమును కలుగుదాన
నీల! శ్రీస్వరూపిణి! దేవి! మేలుకొనుము
విసన కర్రను ముకురమున్ ప్రియునికిచ్చి
స్నానమాడంగ బంపుము సరసిజాక్షి!

తాత్పర్యము :

ఓ మోహనరంగా శ్రీకృష్ణా! ముప్పది మూడు కోట్ల దేవతలకు ముందు నిలిచి వారి భయమును తొలగించు బలశాలీ! ఆర్జవముగలవాడా! (మనోవాక్కాయకర్మలయందు ఒకే రూపముతో వెలుగొందేవాడా) శౌర్యశాలీ! నిర్మలుడా! శత్రువులకు భయంతో జ్వరమును దెప్పించువాడా! నీకు ఈ నిద్ర తగదు.

బంగారు కలశములవంటి పొంకముగల స్తనములు, దొండపండువంటి పెదవుల, సన్నని నడుము కలిగిన ఓ రమణీ! లక్ష్మీ స్వరూపిణివైన ఓ నీలాదేవీ! నిదురలెమ్ము. ఒక అద్దమును, విసనకర్రను నీప్రియుడు (భర్త) అయిన శ్రీకృష్ణునికి ఇచ్చి మాచే స్నానము చేయించుటకు పంపుము. మా మనవి వినుము.

## 21

అవతారిక :

ఈ పాశురములోన గోపికలు కృష్ణస్వామిని నిద్రలేపుచున్నారు. ఈ పాశరములలో యెక్కువగా క్షీర ప్రియుడైన స్వామిని నందగోపుని పుత్రునిగా కీర్తించుచున్నారు. శత్రువులందరు "అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ" అని ఆశ్రయించుచున్నారు. వాళ్ళతోపాటు ఈ గోపికలు కూడ మంగళా శాసనములు పాడుచున్నారు. ఇకనైన లే స్వామీ అంటున్నారు.



21 పాశురము

ఏత్తకళజ్గళ్ ఎదిర్పొజ్గి మీదళిప్ప
మాత్తాదే పాల్‌శొరియుమ్ వళ్ళల్ పెరుమ్పశుక్కళ్
ఆత్తప్పడైతాన్ మకనే ! అఱివుఱాయ్,
ఊత్తముడైయాయ్ ! పెరియాయ్ ! ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ఱ శుడరే ! తుయిలెళ़ాయ్,
మాత్తారునక్కు వలితులైందు ఉన్ వాశఱ్కణ్,
ఆత్తాతువన్దు ఉన్నడి పణియుమాపోలే,
పోత్తియాయ్‌వన్దోమ్ పుగళ़్న్దుఏలో రెమ్బావాయ్.

సీ॥ పొదుగుల క్రిందుండ పొంగికుండలపైకి
పొరలుచు నిండెడి క్షీరములను
ఆపక స్రవియించు అతి యుదారములైన
పెద్దవౌ గోవులు పెక్కు గలుగు
నందగోపుని ముద్దు నందనా! ఇకనైన
మేలుకొనుము నిద్రమేలు కాదు
దృఢమౌ ప్రమాణసిద్ధ! నిరతిశయ బృహ
త్త్వము గలిగినవాడ! వాసుదేవ!



భువనాల రక్షింప ఆవిర్భవించుచు
వెలయు జ్యోతి స్వరూప! మేలుకొనుము
తే॥ శత్రువులు లొంగి నీ బల శౌర్యములకు
బయట నిలుచుండి మ్రొక్కు నీ పాదములకు
పూని ఆరీతి మేమును ఉంటిమిచట
మంగళాశాసనములు జేయంగ మీకు.

తాత్పర్యము :

కుండలు ఆవుల పొదుగుల క్రింద కుండలు ఉంచి పాలు పితుకుచుండగా ఆగకుండ ఎంతో ఉదారంగా పొంగి పొరలు చుండు పాలనిచ్చు గోవులు చాల యెక్కువగల నందగోపుని ముద్దుబిడ్డా! నిద్ర మేలుకొని, మమ్ము పరిపాలించుము. దృఢమైన ప్రమాణముచే సిద్ధుడవగు ఓ వాసుదేవ! నిరతిశయమైన బృహత్త్వముగలవాడా! జగముల నెల్ల రక్షించుటకు పుట్టుచుండెడి జ్యోతి స్వరూపుడవై వెలయుచుందువు. నీ శత్రువులు నీ బలమునకు లొంగి, ఆగలేక నీ వాకిట చేరి నిన్ను పొగడు చున్నారు. మేముకూడ నీకు మంగళాశాసనములు చేయుటకు వచ్చితిమి.



## 22

అవతారిక :

గోపికలు ఇంతకాలము స్వామి విరహంతో వేసారి పోతున్న తమకు ఆ ఆవేదన యెట్లా తీరుతుందో విన్నవించుకుంటున్నారు. లెక్క లేనంతమంది రాజులు చక్రవర్తులు వచ్చి స్వామి దర్శన భాగ్యం కోరుతున్నారు. గగనంలోని సూర్య చంద్రులు ఆయన నేత్రాలే. ఇక్కడ గోపికలకు శ్రీకృష్ణుడు తమ చెలికాడు అనే భావం పూర్తిగా పోయింది. ఆయన విరాట్ స్వరూపుడనే భావన స్థిరపడింది.

22 పాశురము

అంగణ్ మాఞాలత్తరశర్, అభిమాన
బఙ్గమాయ్ వన్దునిన్ పళ్ళిక్కట్టిల్ కీళ్
శంగమిరుప్పార్‌పోల్ వన్దు తలై ప్పెయ్‌దోమ్,
కింగిణివాయ్‌చ్చెయ్‌త తామరై ప్పూప్పోలే,
శెంగణ్ శిఱిచ్చిఱిదే యెమ్మేల్ విళ़ియావో,
తింగళుమ్ ఆదిత్తియను మెళ़ున్దాఱ్పోల్,
అంగణిరణ్డుం కొండు ఎంగళ్‌మేల్ నోక్కుదియేల్,
ఎంగళ్‌మేళ్ శాపమిళిన్దేలో రెమ్బావాయ్. 22

సీ॥ సువిశాలమైనట్టి అవని నేలెడు రాజు
లందరు వచ్చిరి అహము వీడి
నీ కరుణను గోరి నీ శయ్యకొక ప్రక్క
నిలిచిరి గుంపుగా నీరజాక్ష!
చిరుగంట ముఖములా అరవిచ్చినటువంటి
ఎరుపు తామరలాయె హరికి కనులు
మెల్లిగా కనులిప్పి మేలుగా నీదృష్టి
ప్రసరింపజేయుమో వాసుదేవ!

తే॥ ఆకసంబున రవిచంద్రులట్లు దోచు
నీదు సొగసరి కనుగవల్ నిలిపి జూడ
నీ వియోగానుభవముచే అవిరళముగ
కలుగు కష్టముల్ దీరును వెలయు ముదము.

తాత్పర్యము :

సువిశాలము సుందరము అయిన ఈ భూమండలాన్ని పరిపాలించే అసంఖ్యాకమైన రాజులు తమ గర్వమును వదలి నీ మంచం వద్ద గుంపుగా గుమిగూడి కరుణించు ప్రభూ!



అని వచ్చి చేరారు. చిన్నగంట యొక్క ముఖములా, అరవిచ్చిన ఎర్రని నేత్రాలు ఎర్ర తామరపూలవలె కనిపిస్తున్నవి. నీదృష్టి మేలుగా ప్రసారం జేసి ఓ శ్రీకృష్ణా! మెల్లగా మమ్ము తిలకించుము.

ఆకాశంలో నిలిచి వెలుగు నట్టి సూర్యచంద్రులవంటి నీ సొగసలి కన్నులు రెంటినీ మాపై నిలిపి మమ్ము జూడుము. నీ వియోగముచే అంతులేకుండ కలుగు మా వేదన దీరి గొప్ప ఆనందం మాకు నీ చూపుతోనే కలుగుతుంది.

## 23

అవతారిక :

శ్రీకృష్ణుడు యదుసింహము. సింహము మృగములకు రాజు. అది చేసే ప్రతిపని ఠీవిగా ఒక రాజుగారు చేస్తున్నట్లుంటుంది. తన ఆకలి తీరే వరకే గానీ కాపీనంతో జంతువులను వేటాడదు. చచ్చిన జంతువుని తినదు. ఏనుగుపై లంఘించి కుంభ స్థలం చీల్చి చంపగలదు.



పిరికితనం ఎరుగదు అట్టి సింహాన్ని దాని గుణ ఆహార్యాలను కళ్ళకు కట్టినట్లు వర్ణించి ఆ సింహం వంటి ఓ శ్రీకృష్ణా! నీవు లేచి వచ్చి నీ భవనం వెలుపల ఉన్న అందమైన సింహాసనంపై ఆసీనుడవై మా కర్తవ్యం బోధించు. గోదాదేవి కవితా సౌరభం అద్భుతం.

23 పాశురము

మారి మలై ముళఞ్జిల్ మన్నిక్కిడ న్దుఱంగుమ్
శీరియశింగమఱివిత్తు త్తీవిళిత్తు,
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్ పేర్న్దు దఱి,
మూరినిమిర్న్దు ముళంగిప్పుఱప్పట్టు
పోదరుమాపోలే నీపూవైప్పూవణ్ణా, వున్
కోయిల్ నిన్ఱింగనేపోన్దరుళి, కోప్పుడై య
శీరియ శింగాసనత్తిరున్దు, యామ్వన్ద
కారియ మారాయ్ న్దరుళేలో రెమ్బావాయ్.



సీ॥ వర్షఋతువులోన పర్వత గుహలందు
ఆడసింగము 'జుట్టి' ఆదమరచి
నిదురించు మృగరాజు నిప్పు కణికలంటి
కన్నులు దెరచుచు గాంచివైరి
నిక్కబొడుచుకున్న చక్కటి తనజూలు
పరిమళించెడి మెడపైన యాడ
నలువైపులన్ ఊపి దులుపు కొనుచు మేను
ఆపాద మస్తకం బంత 'సాపి'
గట్టిగా గర్జించి, కదలి గుహను వీడి
వచ్చు తీరున రమ్ము వాసుదేవ!

తే॥ నల్లని 'అతసీ' పూలంటి నలుపు మేను
గలుగు నీవు నీ సౌధంబు వెలికివచ్చి
గొప్ప 'సింహాసనము' నందు కూడి, మేము
దెలుపు పనులు విచారించి సలుపుమయ్య

తాత్పర్యము :

పర్వత గుహలలో, వర్షాకాలమున, ఆదమరచి ఆడ సింగమును చుట్టుకుని కౌగలించి పరుండిన మృగరాజు నిప్పుకణికలవంటి తనకళ్ళు దెరచి తన శత్రువును జూచి నిక్కబొడుచుకున్న చక్కటి జూలు సువాసన గుభాళించు తన మెడపై ఆడుతుండగా, ఆ జూలును నలువైపులా ఊపి దులుపుకుని మేను ఆపాదమస్తకము సాగించి పెద్దగా గర్జించి, గుహని వదిలి వచ్చు విధముగా ఓ వాసుదేవా! 'అతసీ' పూలవంటి నల్లని శరీరంగల నీవు నీభవంతి వెలుపలికి వచ్చి నీగొప్ప సింహాసనముపై కూర్చుని మేము చేయదలచిన పనులను సానుకూల పరచుము.

## 24

అవతారిక :

శ్రీకృష్ణుడు తన భక్తుల మాట జవదాట లేడు. వామనావతారంలో బలిచక్రవర్తి దగ్గరకు వెళ్ళి చెయిజూచి దానం అడిగాడు. రామావతారంలో భార్యకై వెదుకుచూ కోతులతో స్నేహం చేశాడు. రకరకాల రాక్షసులు తనను



పాపాయిగా యున్నప్పుడే చంపాలని ప్రయత్నిస్తే వాళ్ళనే మట్టుబెట్టాడు. ఇంద్రుడిని కూడా చెంపలు వాయించుకునేట్లు చేశాడు. తనవాళ్ళకి శత్రుపీడ లేకుండ చేశాడు. ఇప్పుడు ఈ గోపికలమీద వాత్సల్యంతో నిద్రకూడ వదలుకొని తెల్లవారు జామున భార్య నీలాదేవి ఇబ్బందిని కూడ లెక్క జేయక ఈ గోపికల మంగళా శాసనములు వింటున్నాడు.

24 పాశురము

అన్ఱివ్వులకమళన్దాయ్ ! అడిపోత్తి,
చ్చెన్ఱంగు తెన్ఱిలంగై శెత్తాయ్ ! తిఱల్ పోత్తి,
పొన్ఱ చ్చగడముత్తైత్తాయ్ ! పుగళ్పోత్తి,
కన్ఱు కుణిలా వెఱిందాయ్ ! కళల్పోత్తి,
కున్ఱు కుడైయావెడుత్తాయ్ ! గుణమ్పోత్తి,
వెన్ఱుపగై కెడుక్కుమ్ నిన్కైయిల్ వేల్పోత్తి,
ఎన్ఱెన్ఱున్ శేవగమే యేత్తిప్పఱై కొళ్వాన్,
ఇన్ఱు యామ్వన్దోం ఇరంగేలో రెమ్బావాయ్ 24



సీ॥ స్వర్గసీమను జొచ్చి 'బలి' దేవతల ద్రోల
వారికి రాజ్యము తిరిగి ఈయ
మూడు లోకాలను మూడడుగుల గొల్చు
పాదంబులకు దివ్య మంగళంబు
దక్షిణ దిశనున్న తన లంకలో సీత
జెరబట్టి దెచ్చిన చెనటి లంక
ధ్వంసంబు గావించి, దనుజుని జంపిన
బాహుబలమునకు మంగళంబు
బాలగోపాలుడై బండి రూపమునున్న
శకటాసురుని జూచి చాచితన్ని
అంతంబు జేసిన అసమానమౌ దివ్య
మణివర్ణు కీర్తికి మంగళంబు
ఒడిసెల రాయిని వడి ద్రిప్పి వత్సుని
గొట్టి జంపి కపిత్థు ఒట్టి చేత
వేగంబుగా! ఊపి విరిచి జంపిన నీదు
మహిమలకున్ పెక్కు మంగళములు
కుపితుడై ఇంద్రుండు కురిపించ శిలవాన
కాపాడ గోగణ కాపరులను



గోవర్ధనంబెత్తి గొడుగుబట్టిన, హరి
వాత్సల్యమున కిదే మంగళంబు
శత్రు బలంబుల సంపూర్ణముగ జంపి
నిత్యము విజయంబు నీకు గూర్చు
విలువైన నీ చేతి వేలాయుధమునకున్
మహిమాన్వితంబైన మంగళంబు

తే॥ శౌరి! విలువైన నీ వీర చరితములను
నోరు నొవ్వంగ నుతియించి చేరి నిన్ను
ప్రార్థనలు జేసి నోముకై వలయు 'పరను'
గైకొనుట కొచ్చి నామిక గావుమయ్య

తాత్పర్యము :

తనది కాని స్వర్గ రాజ్యమును ఆక్రమించి, నాడు దేవతలను బంధించిన బలిని వామనుడు మూడడుగుల నేల యాచించి, త్రివిక్రముడై తన పాదములతో ఆ మూడు లోకముల నాక్రమించి కొలిచినట్టి దివ్య పాద పద్మములకు మంగళము.

సీతాపహరణ జేసి సుందర హర్మ్యములు గల తన లంకలో నుంచగా దక్షిణ దిశనున్న ఆ రావణుని లంక జేరి వానిని జంపి లంకను నాశనముజేసిన రాక్షసాంతకుడైన ఆ శ్రీరామచంద్రమూర్తి బాహు బలమునకు మంగళము.

బండి నావహించిన శకటాసురుని వధించుటకు బాల గోపాలుడై తన కాలుచాచి బండిని తాకునట్లు కాలితో తన్నిన మీ అసమాన కీర్తికి మంగళము.

బాలకృష్ణుని చంప ప్రయత్నించిన వత్సాసురుని ఒడిసెల రాయితో పిట్టలను కొడుతున్నట్లు నటించి వత్సాసురుని కొట్టి చంపి తరువాత కపిత్థాసురుడు వెలగ చెట్టుని ఆశ్రయించగా వేగంగా అటూ ఇటూ ఊపి చెట్టును విరిచి ఆ శ్రీకృష్ణుడు చంపెను. అట్టి ఆస్వామి దివ్య మహిమలకు మంగళము.

(తనని పూజించ లేదని) ఆగ్రహించిన ఇంద్రుడు వడగళ్ళ వాన కురిపించగా గోవర్ధన గిరి (చిటికిన వ్రేలిపై) యెత్తి గొడుగువలె బట్టి గోవులను గోపాలురను రక్షించిన హరియొక్క వాత్సల్యమునకు ఇదే మంగళము.



నీ శత్రు గణములను సమూలంగ సంహరించి నీకు నిత్యము విజయము తెచ్చి పెట్టు నీచేతిలోని వేలాయుధమునకు (బల్లెమునకు) ఇదే మహిమాన్వితమైన మంగళము.

మా నోరు నొప్పి పెట్టునట్లు పలురకములుగా నిన్ను నుతించి నీ వీర చరితలను పాడి, నీకు ప్రార్ధనలు జేసి ఈ ధనుర్మాస నోమునకు కావలసిన 'పరను' తీసుకొనుటకు వచ్చాము. ఓ ప్రభూ! మమ్ము రక్షింపుము.

## 25

అవతారిక :

గోపికలకు నిజముగా కావలసినది శ్రీకృష్ణుని సాంగత్యము. ఆయనను చూచి, ఆ చల్లని స్వామి సన్నిధిలో సేద దీరి, ఆయన లీలలు పాడి, ఆనంద సాగరంలో ఓలలాడటానికి వారికి వ్రతము అనేది, వారికి అంత ముఖ్యమైనది కాదు. అయితే వారు ఆనందం కోసం వారు స్వామిని కీర్తించినా అద్భుతమైన భావ లహరిలో తేలియాడే ఆ లీలల వివరణ ఎవరికైన ఆనందం కలిగిస్తుంది. కృష్ణ



కృష్ణ అంటూ భజన చేస్తే వచ్చే ఆనందం కంటే ఆయన చిలిపి లీలల స్మరణ ముబ్బడి ఆనందం కలిగిస్తుంది. సేద దీరుతుంది.

25 పాశురము

ఒరుత్తిమగనాయ్ ప్పిఱన్దు ఓరిరవిల్,
ఒరుత్తిమగనాయ్ ఒళిత్తువళర,
త్తరిక్కి లానాగి త్తాన్ తీంగు నినైన్ద
కరుత్తై ప్పిళైప్పిత్తుకఞ్జన్ వయిత్తిల్
నెరుప్పెన్ననిన్ఱ నెడుమాలే ! యున్నై
అరుత్తిత్తువన్దోమ్ పఱై తరుతియాకిల్,
తిరుత్తక్క శెల్వముమ్ శేవకముమ్ యాంబాడి,
వరుత్తముమ్ తీర్న్దు మగిళ్న్దేలో రెమ్బావాయ్.

సీ॥ పరమాత్మనే తన పాపాయిగా కోర
శంఖ చక్రములతో జన్మనొందు
దేవకీ గర్భసంభవ కృష్ణ! నీ లీల
పరిపూర్ణ ఆనంద భాగ్యమరయు



అసమానురాలైన ఆ యశోదను జేరి
బిడ్డవై ముద్దుగా పెరిగినావు
నిను జంపగానెంచి హీనుడా కంసుండు
పలు యత్నములు జేయ భంగ పరచి
నిను జంపదలచిన వాని నీవే జంపు
ఆశ్రిత వ్యామోహ మణచు శౌరి!

తే॥ వరము కోరుట కీనాడు వచ్చినాము
భామ శ్రీలక్ష్మి అందించు భాగ్యమిమ్ము
నీ పరాక్రమ క్రమము మేమిపుడు, పాడి
సేద దీరి ముదము దయజేయుమయ్య

తాత్పర్యము :

ఆ పరమాత్మే తన బిడ్డ గానాలని కోరిన ఆ దేవకీదేవి గర్భమున శంఖ చక్రాదులతో జన్మించిన ఓ కృష్ణా! నీలీల పరిపూర్ణముగా అనుభవించు ఆ జతలేని యశోదాదేవిని అర్ధరాత్రి చీకటిలో బిడ్డగా జేరి పెరిగినావు. హీనుడైన కంసుడు (పాపాయి అని కూడ చూడక) ఏ విధంగా నైన

నిన్ను చంపుటకు పలు ప్రయత్నములు చేయగా వానిని భంగపరచి నిన్ను చంపాలనుకున్న వానిని నీవే సంహరించావు. ఆశ్రిత వ్యామోహ పాశ విధ్వంసకుడా! మేము నిన్ను కోరి వచ్చాము. మా కోర్కెదీర్చ దలచినచో లక్ష్మీదేవి కోరునట్టి సిరులనిచ్చు నీ పరాక్రమ పటిమను మేము ఇప్పుడు సేదదీరగా పాడెదము మాకు సంతోషము కలిగించుము ప్రభూ!

## 26

అవతారిక :

గోపికలు ఈ పాశరమున శ్రీకృష్ణుని కీర్తించి తమ వ్రతమునకు కావలసిన పరికరముల వివరము తెలుపుచున్నారు. ఇది వరలో ఈ వ్రతం చేసిన వారు ఆ వివరములు తెలిపెదరని నమ్మకముగా చెప్పుచున్నారు. తమిళ భాషలో ఇది ఒక మణిపూస అనుటకు ఈ పాశురము చక్కటి నిదర్శనము. దీనిలోని వర్ణనలు అద్భుతము.



26 పాశురము

మాలే ! మణివణ్ణా ! మార్గళి నీరాడువాన్,
మేలైయార్ శెయ్వనకళ్ వేండువన్ కేట్టియేల్,
ఞాలత్తైయెల్లామ్ నడుంగ మురల్వన,
పాలన్న వణ్ణత్తు ఉన్పాఞ్చశన్నియమే
పోల్వనశఙ్గఙ్గళ్ పోయ్ప్పాడుడై యనవే,
శాల ప్పెరుమ్ పఱైయే పల్లాండిశైప్పారే,
కోలవిళక్కేకొడియే వితానమే,
ఆలినిలైయాయ్ ! అరుళేలో రెమ్బావాయ్.

సీ॥ ఆశ్రిత వ్యామోహ మధికంబు గలవాడ!
ఇంద్రనీలపు కాంతి నెనయు వాడ!
వట పత్రశాయియై పరమాత్మ శ్రీహరి!
ఘటనాఘటన నేర్పుగలుగువాడ!



మార్గశీర్షంబను మాసాన స్నానాలు
జేసి పరికరముల్ చేగొనెదము
పూర్వులు ఈ వ్రతంబును నాచరించిరి
వలయు నన్నను నీకు తెలుపగలము

తే॥ పాంచజన్యంబు వోలె సవ్వడిని జేయు
శంఖ మొకటి కావలె, సువిశాల పరయు
వలయు, మంగళ దీపాలు, భాగవతులు,
ధ్వజములను, మేలుకట్లను, దయతొనిమ్ము

తాత్పర్యము :

ఓ శ్రీకృష్ణా! ఆశ్రిత పక్షపాతీ! ఇంద్రనీలమణి వంటి (దేహ) కాంతి కలవాడా! (ప్రళయ కాలమున) మఱ్ఱాకుపై పరుండిన ఘటనా ఘటన సమర్థుడైన వాడా, మార్గశీర్ష మాసమున స్నానమాచరించి ఆ నెలలో జరుపు వ్రతము యొక్క పరికరముల వివరములు నీవు తెలిసి కొనగోరినచో నీకు వాటిని తెలిపెదము. మొట్టమొదట పాంచజన్యము



వలె భూమండలమును వణికించగల శబ్దము నిచ్చు ఒక శంఖము కావలెను. మంగళ గీతములు గానము జేయ భాగవతులు కావలెను. మంగళ దీపములు, ధ్వజములు కావలెను. మేలుకట్లు కావలెను. దయచేసి ప్రసాదించుము.

## 27

అవతారిక :

ఈ పాశురములో గోపికలు శ్రీకృష్ణునితో చెబుతున్నట్లు మనందరికి ధనుర్మాస వ్రతములలో ముఖ్యమైన పర అను వాద్యము గురించి చెప్పుచున్నారు. అది ముఖ్యము.

అలంకరణా విధానం గురించి ప్రస్తావిస్తున్నారు. క్షీరాన్నం (నైవేద్యం) నెయ్యి కారుతుండునట్లు చేయాలి. వ్రతం ఆచరించటానికి తక్కువ పదార్థంతిని యెక్కువ శక్తి ఉంటాలంటే నెయ్యి కారేట్లు తినాలి. అదే మన పూర్వికులు చేశారు.

27 పాశురము

కూడారైవెల్లుమ్‌శీర్ ! గోవిన్దా వుందన్నై
ప్పాడిపఱైకొణ్డు యామ్‌పెఱు శమ్మానమ్,
నాడుపుగళుమ్ పరిశినాల్ నన్ఱాక,
శూడగమే తోళ్‌వళైయే తోడే శెవిప్పూవే,
పాడగమే యెన్ఱనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడైయుడుప్పోమ్ అతన్‌పిన్నే పాల్ శోఱు
మూడ, నెయ్‌పెయ్‌తు ముళంగై వళివార
కూడియిరున్దు కుళిర్‌న్దేలో రెమ్బావాయ్ 27

సీ॥ నిన్నాశ్రయించిన నీ భక్తులన్ గెల్చు
నైజంబు గలవాడ నిఖిల వంద్య
వ్రత సాధనమునకు పర యను వాద్యమున్
గొనినంత కలుగును గొప్ప కీర్తి
కరముల గాజులున్, కడియాలు దండలన్
చెవులకు దిద్దులున్ జేయ సొంపు
పై చెవిన్ 'చెవిపూలు', అందెలు కాళ్ళకు
తగిన ఆభరణాలు దాల్చవలెను.



తే॥ తగిన వలువలు ఆపైన దాల్చవలయు
పాల అన్నంబు నేయి పుష్కలము వేసి
కారుచుండ మోచేతిపై, ఆరగింతు
మిపుడె, మధుర మౌనద్దాని నెంతొ ప్రీతి.

తాత్పర్యము :

నీవే శరణని నిన్ను ఆశ్రయించిన నీ భక్తుల జయించు (అధీనంలో ఉంచుకొను) బుద్ధి కలిగిన ఓ శ్రీకృష్ణా! నిన్ను కీర్తించి నీ యీ వ్రతమునకు కావలసిన పర అను వాయిద్యమును పొందినచో కలిగెడి కీర్తిని గాంచెదము.

చేతులకు గాజులు, బాహువులకు దండ కడియములు, చెవులకు దిద్దులు, పై చెవికి చెవిపూలు, కాళ్ళకు అందెలు మొదలగు తగిన నగలను, ధరించవలెను. తదుపరి మంచి వస్త్రములను ధరించవలెను. తింటుంటే మోచేతులపై నేయి కారిపోవునటువంటి క్షీరాన్నము ఆరగించవలెను. ఆ క్షీరాన్నము అతి మధురము. దానిని చాల ప్రేమతో ఆరగింతము.



## 28

అవతారిక :

శరణాగతి నొందిన భక్తులకు దేహాభావము తొలగిపోవును. తనెంత అల్పుడో తెలియ పరచుటకు సంకోచించడు. నీవు ఆకాశానివి నేను నేలమీద వుండే ఇసుక రేణువును అని ఎంతో సంతోషముగా అంగీకరిస్తాడు. ఏమన్నా కాని నా కోర్కె దీర్చు ప్రభూ అంటాడు. ఆ కోరిక స్వార్థం లేనిది అయితే తప్పక జరుగుతుంది. స్వార్థం వున్నా ఇతరులకు హాని కలిగించనిదయితే భగవన్నిర్ణయం ప్రకారం జరుగుతుంది. గోపికలు అడుగుతున్నది వ్రతం కోసం పరను ఇమ్మని. వ్రతం ప్రజల మేలుకు. కోరిక అట్లే ఉండాలి.



28 పాశరము

కఱవై గళ్ పిన్ శెన్ఱు కానమ్ శేర్‌న్దుణ్బోమ్,
అఱివోన్ఱుమిల్లాత వాయ్‌క్కులత్తు, ఉన్ఱన్నై
ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడై యోమ్,
కుఱైవొన్ఱుమిల్లాద గోవిన్దా ! ఉన్ఱన్నోడు
ఉఱవేల్ న మక్కుఙ్గొళిక్క వొళియాదు
అఱియాద పిళ్ళైగళోం అన్బినాల్, ఉన్ఱన్నై
శిఱు పేర్ఱత్తనివుమ్ శీఱియరుళాదే,
ఇఱైవా నీతారాయ్‌పఱై యేలో రెమ్బావాయ్

సీ॥ గడ్డి బీళ్ళు వెదకి గైకొని ఆవులన్
అడవిలో మేపెడి అర్భకులము
పాటించకెంగలి పాచి అన్నము దిని
బ్రతుకుటయే గొప్పవరము మాకు
లోప రహితుడీవు లోపాలె మాకెల్ల
మాపుణ్య ఫలముచే మమ్ముజేరి

మమ్ము వదల లేవు మేము నంతేనయ్య
తెలివి లేనట్టి గొల్లలము మేము
తే॥ పిల్ల వాళ్ళము అందుచే ప్రేమ మీర
పేరుతో నిన్ను పలుమార్లు పిలిచినాము
కోపగించక మన్నించి కోర్కె దీర
'పర' నొసంగుము గోవింద! పరమపరుష!

తాత్పర్యము :

ఓ గోవిందా! గడ్డి బీళ్ళను వెదకి (అవి కనబడ్డచోట) నివాసమేర్పరచుకొని అడవులలోనే వండి ఎంగిలి పాటించక అన్నము తిని బ్రతుకుటయే గొప్ప పరమార్థమని తలచెదము మేము తలచెదము. నీవు ఏ లోపములేని వాడవు. మాలో అన్నియూ లోపములే. మా భాగ్యవశమున మాతో జేరావు. నీవు మేము ఒకరిని వదలి ఇంకొకరుండలేము. మేము వెర్రి గోపాలురము, పిన్నలము. మర్యాద తెలియని వారము. అందుచే నిన్ను ఏకవచనంతో పేరుపెట్టి పిలిచాము. మాపై



కోపగించక మన్నించి మాకోరిక తీర్చుము. ఓ పరమ పురుష! మాకు పర అను వాయిద్యము నొసంగుము.

## 29

అవతారిక :

'పర' ను గైకొనిన గోపికలు తమ కోరికను ఆ బృందావన విహారికి నిజం చెబుతున్నారు. పరను గైకొనుటకు వచ్చారనునది మిష మాత్రమే. నిజానికి గోపికల కోరిక ఆ శ్రీకృష్ణునితో ఏడేడు జన్మల బంధం కలగాలని. ఆ పరమాత్మ బంధువులుగా బ్రతుకుట కంటే ఎవరైన కోరుకునేది ఇంకేముంటుంది? అట్లాంటి జన్మ ఉడుత జన్మ అయినా ధన్యం గదా. వారు వచ్చినది స్వామి పదములకు మంగళము పాడుటకు మాత్రమే.



29 పాశురము

శిత్తం శిఱుకాలే వందున్నైచ్చేవిత్తు, ఉన్
పోత్తామరై యడియే పోత్తుం పొరుళ్ కేళాయ్
పెత్తం మెయ్‌త్తుణ్ణుం కులత్తిల్ పిఱందు, నీ
కుత్తేవలె ఎఙ్గళై క్కొళ్ళామల్ పోగాదు,
ఇత్తైప్పఱై కొళ్వా నన్ఱుగాణ్ గోవిందా,
ఎత్తైక్కుమేళేళు పిఱవిక్కుం, ఉందన్నోడు
ఉత్తోమేయావోం ఉనక్కే నామాళ్‌శెయ్‌నోమ్
మత్తైనం కామంగళ్ మాత్తేలో రెంబావాయ్.

సీ॥ తెలవారు ముందుగా కలిసి నీ నెలవుకు
సేవించ వచ్చాము చెలుల మంత



బంగారు పద్మాల వలె సుందరంబైన
పదముల శోభకు మంగళంబు
పాడగా కలుగు లాభములను వినుమయ్య
పశువులు మేసిన గాని వండి తినని
గోపికలము మేము గొనుము ఓ శ్రీకృష్ణ!
ఆత్మ నివేదన నందుకొనుము.

తే॥ 'పర' ను గొని పోవనన్నది వట్టి మిషయె
ఏడు జన్మలకైన నిన్ విడువ రాని
బంధువులమయి సేవించు భాగ్యమిమ్ము
చింత లింకేమి లేకుండ జేయుమయ్య!

తాత్పర్యము :

ఓ కృష్ణా! తెల్లవారు లోపునే మా చెలులతో కలసి మేమంతా నిన్ను సేవించ వచ్చాము. నీ పదములు స్వర్ణ కమలముల వలె శోభతో అలరారుచుండునవి. వాటికి మంగళము పాడగా కలిగెడి ప్రయోజనము వినుము.

పశువులకు మేపి అవి తినిన తరువాత గాని వందుకుని తినని గోపాలుర కులమున పుట్టిన మేము జేయు అంతరంగ పూజను స్వీకరించుము. మేము పరనుగొనిపోవుటకు ఇచ్చటి కొచ్చితిమన్నది కేవలము మిష మాత్రమే. ఏడు జన్మలకైన నిన్ను విడరాని బంధువులమై సేవించు మహద్భాగ్యమును మాకిమ్ము. మాకు ఏ దుఃఖము లేకుండ జేయుము.

## 30

### అవతారిక ః

ధనుర్మాస వ్రతమాచరిస్తూ శ్రీకృష్ణుని మేలు కొలుపు గోపికలవలె విష్ణుచిత్తుని ముద్దుల కూతురైన గోదాదేవి శ్రీకృష్ణ పరమాత్మపై రోజుకొక్క పాశురము చెప్పినది. ఈ 30 పాశురములు ఆ శ్రీమన్నారాయణునిపై చేసిన అద్భుతమైన తమిళ కావ్యంగా రూపొందింది. స్వామిపై ప్రేమ గల వారుకూడా ఏదో ఒక జన్మలో ఆమెవలె స్వామిని తప్పక పొందుతారు. ఇది సత్యం. అయితే మనం స్వామిపై చూపు ప్రేమ, నమ్మకం, శరణాగతి నిజమని ఆ పరమాత్మ తలచిన మరుక్షణమే అది సాధ్యం.



### 30 పాశరము

వంగక్కడల్ కడైంద మాదవనై క్కేశవనై
తింగళ్ తిరుముగత్తుచ్చేయిళైయార్ శెన్నిరైంజి,
అంగప్పరై కొండవాత్తై, యణిపుదువై
ప్పైంగమల తణ్ణెరియల్ పట్టర్‌పిరాన్ కోదై శొన్న,
శంగత్తమిళ్ మాలై ముప్పందు తప్పామే,
ఇంగు ఇప్పరిశురైప్పార్ ఈరిరండు మాల్వరైత్తోళ్,
శెంగణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్,
ఎంగుం తిరువరుళ్ పెత్తు ఇంబురువరెం పావాయ్.

సీ॥ దివ్యాభరణముల దీప్తించు వదనాల
గోపకాంతలు జేయు గొప్ప సేవ
తామర పూదండ దాల్చిన ఆండాళు
విష్ణుచిత్తుని ముద్దుబిడ్డ యామె



ఓడలు గల పాలకడలి మధించిన
మాధవున్ ప్రార్థించె మహిమ పాడె
ముప్పది పాశురములు జెప్పె గీర్తించి
తమిళ భాషలో తాను తల్లిగోద

తే॥ గోపికల వలె ప్రేమచే 'తపన' జెంది
అరుణ నేత్రున్, చతుర్భుజుడా సుముఖుని
వలచె శ్రీపతిన్ ఐశ్వర్యవంతు నామె
స్వామి కృపజేత సుఖమొందు జగములెల్ల

### తాత్పర్యము ః

దివ్యమైన ఆభరణములు ధరించగా కాంతులొలుకు, మానవతులైన గోపకాంతలు, ఓడలు కలిగిన ఆ పాలసముద్రమును మధించిన వాడైన ఆ శ్రీమన్నారాయణుని (కేశవుని) గురించి చేయు గొప్ప సేవ (ధనుర్మాస వ్రతము) ను ఆచరించుచూ విష్ణుచిత్తుని ముద్దుబిడ్డయైన ఈ ఆముక్తమాల్యద అని పేరు పొందిన గోదాదేవి, ఆండాళ్



తల్లి స్వామిని కీర్తిస్తూ తమిళ భాషలో అత్యద్భుతముగా ముప్పది పాశురములు చెప్పినది. ఆమె ఆనాటి గోపికల వలె స్వామికై తపన చెందినది. అరుణ నేత్రుడు, చతుర్భుజుడు, సుముఖుడు అయిన ఆ శ్రీలక్ష్మీ వల్లభుని ఆమె వలచినది. ఐశ్వర్యవంతుడైన ఆ స్వామి కృపా కటాక్షములచే జగములన్నియూ సుఖంబునొందునుగాక.

# మంగళము

ఆ॥ మహిమ నీదు పొగడు మర్త్యుండు మర్త్యుండు
దూరువాడు దైవ ద్రోహి ద్రోహి
జగతి జూడ నీ కసాధ్యంబు సాధ్యంబు
పాహి కృష్ణ సుజనపాల పాల!

కం॥ మంగళమగు నిది తథ్యము
మంగళమౌ నీలప్రేమ మందిరునకునున్
మంగళకరుడౌ వెన్నుడు
మంగళకరి'గోద' గూడి మహినిడు శుభముల్.







## శ్రీ గోదా అష్టోత్తర శతనామావళి

**ధ్యానమ్**

నీళాతుంగ స్తనగిరి సుప్తముద్బోధ్య కృష్ణం
పారార్థ్యం స్వం శుత్రిశత శిరస్సిద్ధ మధ్యాపయన్తీ ।
స్వోచ్ఛిష్టాయాం స్రజినిగళితం యాబాత్కృత్యభుంక్తే
గోదా తస్యై సమ ఇద మిదం భూయేవాస్తు భూయః॥

ఓమ్ శ్రీరంగ నాయక్యై నమః
ఓమ్ గోదాయై నమః
ఓమ్ విష్ణు చిత్తాత్మజాయై నమః
ఓమ్ సత్యై నమః
ఓమ్ గోపీవేషధరాయై నమః
ఓమ్ దేవ్యై నమః
ఓమ్ భూసుతాయై నమః
ఓమ్ భోగశాలిన్యై నమః
ఓమ్ తులసీకాననోద్భూతాయై నమః



ఓమ్ శ్రియై నమః
ఓమ్ ధన్విపుర వాసిన్యై నమః
ఓమ్ భట్టనాథప్రియకర్త్యై నమః
ఓమ్ శ్రీకృష్ణహిత భోగిన్యై నమః
ఓమ్ అముక్తమూల్యదాయై నమః
ఓమ్ బాలాయై నమః
ఓమ్ పరాయై నమః
ఓమ్ విశ్వంభరాయై నమః
ఓమ్ కలాలాపాయై నమః
ఓమ్ యతిరాజసహోదర్యై నమః
ఓమ్ కృష్ణానురక్తాయై నమః
ఓమ్ సుభగాయై నమః
ఓమ్ సులభాశ్రయై నమః
ఓమ్ సులక్షణాయై నమః
ఓమ్ లక్ష్మీప్రియ సఖ్యై నమః
ఓమ్ శ్యామాయై నమః
ఓమ్ దయాంచిత దృగంచలయై నమః
ఓమ్ ఫల్గున్యావిర్భవాయై నమః

ఓమ్ పాదాంగుళి సుభాషితాయై నమః
ఓమ్ మీనకేతన తూణీర చారుజంఘా విరాజితాయై నమః
ఓమ్ కకుదజ్జాను యుగ్మాఢ్యాయై నమః
ఓమ్ స్వర్ణరంభాభ-సక్థికాయై నమః
ఓమ్ విశాల జఘనాయై నమః
ఓమ్ పీనసుశ్రోణ్యై నమః
ఓమ్ మణిమేఖలాయై నమః
ఓమ్ ఆనంద- సాగరావర్త గంభీరాంభోజనాభికాయై నమః
ఓమ్ భాస్వద్వశిత్రికాయై నమః
ఓమ్ చారుజగత్పూర్ణ మహోదర్యై నమః
ఓమ్ నవమల్లీ రోమరాజ్యై నమః
ఓమ్ సుధాకుంభాయిత స్తన్యై నమః
ఓమ్ కల్పమాలా నిభ భుజాయై నమః
ఓమ్ చంద్రఖండన ఖాంచితాయై నమః
ఓమ్ సుప్రవాళాంగుళీన్యస్త మహారత్నాంగుళీయకాయై నమః
ఓమ్ నవారుణ ప్రవాళాభ పాణిదేశ-సమంచితాయై నమః
ఓమ్ కంబుకంఠ్యై నమః



ఓమ్ సుచుబుకాయై నమః
ఓమ్ బింబోష్ఠై నమః
ఓమ్ కుంద దంతయుజై నమః
ఓమ్ కారుణ్యరస నిష్యందినేత్రద్వయ సుశోభితాయై నమః
ఓమ్ ముక్తా-శుచిస్మితాయై నమః
ఓమ్ చారుచాం పేయ నిభ నాసికాయై నమః
ఓమ్ దర్పణాకార విపుల కపోల ద్వితయాంచితాయై నమః
ఓమ్ అనంతార్క ప్రకాశోద్యన్మణి తాటంక శోభితాయై నమః
ఓమ్ కోటి సూర్యాగ్ని సంకాశ నానాభూషణ భూషితాయై నమః
ఓమ్ సుగంధ వదనాయై నమః
ఓమ్ సుభ్రువై నమః
ఓమ్ అర్థ చంద్ర లలాటికాయై నమః



## శ్రీకృష్ణాష్టకము (ఉపాయ వైభవమ్)

వసుదేవసుతందేవం కంసచాణూర మర్దనమ్ ।
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

అతసీపుష్ప సంకాశం హారనూపుర శోభితమ్ ।
రత్న కంకణ కేయూరం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

కుటిలాలక సంయుక్తం పూర్ణచంద్ర నిభాననమ్ ।
విలసత్ కుండల ధరం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

మందార గంధసంయుక్తం చారుహాసం చతుర్భుజమ్ ।
బర్హిపింఛావచూడాంగం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

ఉత్ఫుల్ల పద్మపత్రాక్షం నీల జీమూత సన్నిభమ్ ।
యాదవానాం శిరోరత్నం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

రుక్మిణీ కేళి సంయుక్తం పీతాంబరం సుశోభితమ్ ।
అవాప్త తులసీ గంధం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

గోపికానాం కుచద్వంద్వ కుంకుమాంకిత వక్షసమ్ ।
శ్రీనికేతం మహేష్వాసం కృష్ణం వందే జగద్గురుమ్ ॥



శ్రీవత్సాంకం మహోరస్కం వనమాలా విరాజితమ్ ।
శంఖ చక్ర దేవం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

### ఫలశ్రుతి


కృష్ణాష్టక మిదం పుణ్యం ప్రాత రుత్థాయ యః పఠేత్ ।
కోటి జన్మకృతం పాపం సద్యఏవ వినశ్యతి ॥

### విభవ నామములు

ఓమ్ కేశవాయ నమః
ఓమ్ నారాయణాయ నమః
ఓమ్ మాధవాయ నమః
ఓమ్ గోవిన్దాయ నమః
ఓమ్ విష్ణవే నమః
ఓమ్ మధుసూదనాయ నమః
ఓమ్ త్రివిక్రమాయ నమః
ఓమ్ వామనాయ నమః
ఓమ్ శ్రీధరాయ నమః
ఓమ్ హృషీకేశాయ నమః
ఓమ్ పద్మనాభాయ నమః

ఓమ్ దామోదరాయ నమః
ఓమ్ సంకర్షణాయ నమః
ఓమ్ వాసుదేవాయ నమః
ఓమ్ ప్రద్యుమ్నాయ నమః
ఓమ్ అనిరుద్ధాయ నమః
ఓమ్ పురుషోత్తమాయ నమః
ఓమ్ అధోక్షజాయ నమః
ఓమ్ నారసింహాయ నమః
ఓమ్ అచ్యుతాయ నమః
ఓమ్ జనార్ధనాయ నమః
ఓమ్ ఉపేంద్రాయ నమః
ఓమ్ హరయే నమః
ఓమ్ శ్రీకృష్ణాయ నమః







## కృతజ్ఞతాంజలి


అయ్యా! సదా కృతజ్ఞుడను

1. శ్రీమాన్ గట్టు కేశవాచార్యులు
2. శ్రీ సి. వివేకానందం గారు
3. శ్రీ బి.వి.ఎస్.ఆర్. మూర్తిగారు
4. శ్రీ కె. పురుషోత్తం గారు
5. శ్రీ కె. కృష్ణమూర్తిగారు
6. శ్రీ పి. వేంకట స్వామిగారు
7. శ్రీ ఎమ్.వి.ఎల్.ఎన్. మూర్తి గారు

పై వారికే గాక ఇక్కడ చెప్పని ఎందరో మహానుభావులకు ఋణగ్రస్థుడను.

కంII ఋణములు దీర్చక తప్పదు
గణనకు నందని తెరంగు కలవా విధముల్
అణుమాత్ర మెరుగ నేరము
మణివర్ణుడు వెన్నుడతడు మాత్రమె తెలియున్





## అంకితం

కంII ఆ 'తిర్ప్పావై జీయరు'
ప్రీతిగ భువి జేరెనేమొ! విదితము దెలుపన్
ఓ తిరు చినజీయరు వర!
చేతున్ సాష్టాంగ మిద్ది జేకొనుమయ్యా!

తాత్పర్యం :

తిరుప్పావై జీయర్ అని ప్రసిద్ధి గాంచిన ఆ శ్రీరామానుజాచార్యుల వారే ప్రేమతో తిరిగి భూమిపై అవతరించారా ఏమి మనందరికి ఏది తగినది, ఏది తగనిది తెలుపుటకు ఓ తిరు చినజీయరు స్వామీ! మీకు సాష్టాంగ నమస్కారము గావించెదను దీనిని అంకితం స్వీకరించండి.